విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం|| సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 20-02-2025 | సంపుటి : 11 | సంచిక : 42 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# మరోమారు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**నేటి ఢిల్లీ సిఎం ప్రమాణానాణికి హాజరు**
**పనిలోపనిగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ**
**రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై చర్చ**



అమరావతి,ఫిబ్రవరి19: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఢిల్లీ వెళుతున్నారు. గురువారం ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రాత్రికిఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిధుల విడుదల అంశంపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయంపై అభ్యర్థన చేయనున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కూడా భేటీ కానున్నారు. ఈ భేటీలో ముఖ్యంగా మిర్చి రైతుల సమస్యలపై చర్చ జరగనుంది. ఇటీవల మిర్చి ధర పతనం కారణంగా ఆ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఈ సమస్యపై కేంద్రం నుంచి సాయం కోరనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే పలు మార్లు కేంద్రానికి లేఖలు రాసి, రైతులకు సరైన ధరలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు.ఈ సమావేశాలు ముగించుకున్న తర్వాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20వ తేదీ రాత్రి తిరిగి అమరావతికి చేరుకోనున్నారు. ఈ సమావేశాలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎంతో కీలకం కానున్నాయి. ముఖ్యమంత్రి ఢిల్లీ కార్యక్రమం తర్వాత అమరావతికి చేరుకుని, అక్కడి ప్రభుత్వ కార్యాలయాల పనులు, తదితర కార్యక్రమాలకు సంబందించిన ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో ఈ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారే అవకాశం ఉందని ఆయా వర్గాలు అంటున్నాయి.

# ఎమ్మెల్యేల శిక్షణాతరగతులు వాయిదా

**ఎమ్మెల్సీ కోడ్‌తో వాయిదా వేసిన ప్రభుత్వం**



అమరావతి,ఫిబ్రవరి19(ఆర్ఎన్ఎ): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడి తో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది.ఇక అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్టాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

# మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవర ధర్మం

**ప్రపంచం యావత్తూ భారత్ వైపు అందుకే చూస్తోంది**
**పూజలు, పండగలు, ఆలయాలు మన సంస్కృతిలో భాగం**
**తిరుపతి దేవాలయాల ఎక్స్‌పోలో మంత్రి లోకేశ్ వెల్లడి**
**తిరుమలలో దర్శన ఇబ్బందులు తొలగించేలా చర్యలకు హామీ**



తిరుపతి,ఫిబ్రవరి19: హిందూ ధర్మం సనాతన ధర్మం.. మానవ సేవే మాధవ సేవ అన్నదే హిందూ ధర్మం సారమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సాటి మనుషులకు, సమాజానికి సేవ చేస్తే, ఆ దేవుడికి సేవ చేసినట్టేనని హిందూ ధర్మం చెబుతోందన్నారు. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్,ఎక్స్‌పో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందన్నారు.. మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు అనేది కీలకమైన భాగం అని వెల్లడించారు.. ఎంత టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం.. వారి ప్రయోగం సక్సెస్ కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో.. తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందు రోజు పూజలు చేస్తారు. నమ్మకం మాత్రమే గాక ఇదొక నిజం. అందుకే ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలి.. దీని ద్వారా సమాజంలో మంచిని పెంచవచ్చున్నారు.

# హైకోర్టు బెంచ్ ఏర్పాటులో తుది నిర్ణయం మాదే

**ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు**
**విచారణను మూడు నెలలకు వాయిదా వేసిన హైకోర్టు**




అమరావతి,ఫిబ్రవరి19: కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది .. హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ ప్రతిపాదన సవాలు చేస్తూ దాఖలైన పిల్ పై హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. లా సెక్రటరీ హైకోర్టుకి పంపిన లేఖ నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ న్యాయవాది యోగేష్ అన్నారు. అయితే, బెంచ్ ఏర్పాటుపై తమదే తుది నిర్ణయమని న్యాయస్థానం పేర్కొంది.. ఆ లేఖ తమపై ప్రభావం చూపదన్న న్యాయస్థానం.. స్వతంత్రంగా మేం నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.. వేర్వేరు రాష్ట్రాల నుంచి బెంచ్‌ల ఏర్పాటు మీద వివరాలు తెప్పించుకున్నట్టు వ్యాఖ్యానించింది.. ఏపీలో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందా లేదా అనే ఇతర అంశాల డేటాను తెప్పించుకుంటున్నామని న్యాయస్థానం చెప్పింది.. అసలు బెంచ్ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు కదా..? అప్పుడే ఎందుకు పిల్ దాఖలు చేశారని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు.. అసలు లేఖ ఇవ్వటమే న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టని.. అది నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ చెప్పారు. లేఖ సారాంశం బెంచ్ అవసరం ఇప్పటికే ఉందని, బెంచ్ ఏర్పాటుకి తీసుకున్నట్టు, బెంచ్‌ని కర్నూల్ లో ఏర్పాటు చేస్తున్నట్టు ఉందని.. ఇదంతా న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టే అని పిటిషనర్ పేర్కొన్నారు.. కాబట్టి బెంచ్ ఏర్పాటు ప్రతిపాదన పై స్టే ఇవ్వాలని కోరారు.. అయితే, మేం నిర్ణయం తీసుకున్న తర్వాత పిల్ అవసరం ఉండవచ్చు.. ఉండక పోవచ్చు.. కాబట్టి విత్ డ్రా చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించింది హైకోర్టు.. కానీ, మళ్లీ పిల్ ఫైల్ చేయటానికి కొత్త అంశాలు లేవని ఈ పిల్ ను పెండింగ్ లో పెట్టాలని పిటిషనర్ కోరగా.. 3 నెలలకి వాయిదా హైకోర్టు వేసింది..

# వంశీ పోలీస్ కస్టడీపై విచారణ నేటికి వాయిదా

విజయవాడ,ఫిబ్రవరి19(ఆర్ఎన్ఎ): టిడిపి కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేసిన కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. నిందితుల నుంచి కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాలని, దీని కోసం వంశీతో పాటు మరో ఇద్దరు నిందితులను కస్టడీకి తీసుకోవాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. మరో వైపు.. జైల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని వంశీ దాఖలుచేసిన పిటిషన్‌పై ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ జరిగింది. జైల్లో వంశీకి అందిస్తున్న వసతులు ఏంటో తెలపాలని జైలు సూపరింటెండెంట్‌కు న్యాయమూర్తి నోటీసులు ఇచ్చారు. జైలు అధికారులు ఇచ్చిన వివరణ ఆధారంగా వసతుల కల్పనపై కోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది. వంశీ తరఫున మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీ ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# అబద్దాలతో జగన్ రాజకీయ డ్రామాలు

**పచ్చి అబద్దాలతో రైతులను తప్పుదోవ పట్టించే యత్నాలు**
**మిర్చియార్డు వద్ద తప్పుదోవ పట్టించేలా ప్రసంగాలు**
**జగన్ మానసిక స్థితిపై అనుమానాలు ఉన్నాయి**
**ఓటమి భారంతో స్పృహ లేకుండా మాట్లాడితే ఎలా**
**జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మంత్రి అచ్చన్నాయుడు**



అమరావతి,ఫిబ్రవరి19: జగన్ మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్దాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చియార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు.. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్దాలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి.. ఐదేళ్ల ప్యాలెస్‌లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు, మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్లూ ప్యాలెస్‌లు వీడలేదన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా.. నిరంతరం ప్రజల కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మిర్చి పంట పండుతోంది. ధర రూ.13వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే.. అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్లు మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం.. సాగు ఖర్చులు పెరిగాయి.

# మిర్చి రైతులను పట్టించుకోని బాబు

**కూటమి ప్రభుత్వంలో రైతుల బతుకు ఆగం**
**ప్రభుత్వ నిర్లక్ష్యంతో కష్టాలు పడుతున్న రైతులు**
**మా హయాంలో గిట్టుబాటు ధరలతో రైతులను ఆదుకున్నాం**
**పెట్టుబడి సాయం లేదు..సున్నా వడ్డీ రావడం లేదు**
**గుంటూరు మిర్చియార్డును సందర్శించిన జగన్**
**ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మాజీ సిఎం**



గుంటూరు,ఫిబ్రవరి19: ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం.

# సంపాదకీయం

గురువారం 20-02-2025

## నివేదికలే కానీ.. అమలు ఎక్కడ

విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది. ఒకవైపు పిల్లలకు పరీక్షల టెన్షన్ పెరుగుతుం టే, మరోవైపు వారి తల్లిదండ్రులలో మాత్రం టెన్షన్ రెండింతలవుతుంది. పిల్లల పరీక్షలతో పాటు, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రత్యేకించి ప్రయివేట్ పాఠశాలల్లో చెల్లించాల్సిన ఫీజులపై ఆందోళనతో పేరెంట్స్ ఇప్పటి నుండే సతమతమవుతున్నారు. ఈ టెన్షన్లు ఏటా షరామామూలే అయినా ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్ర ణ కోసం ముందడుగు వేస్తుండడంతో పేరెంట్స్ కొంత ఆశాదృక్పథంతో ఉన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అడ్డూ అదుపు లేని ఫీజుల కట్టడి కోసం విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను చట్టం రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందనే వార్తలు కాస్త ఊరట కలిగిస్తున్నాయి. విజ్ఞానం, విలువల కంటే మార్కులకే ప్రాధాన్యితిస్తున్న ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రయివేట్ స్కూళ్లకు ఆదరణ పెరి గింది. తమ కంటే తమ పిల్లల భవిష్యత్ మరింత మెరుగ్గా ఉండాలని కోరుకునే తల్లిదండ్రులు, వారికి తామిచ్చే ప్రధానమైన ఆస్తి మంచిగా చదివించడమే అనే భావనతో ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకొ ని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ముక్కుపిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 11,500 ప్రయివేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ కోసం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు–2025' పేరిట జనవరి 24న పలు సిఫా ర్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ బిల్లును చట్టం చేయాలని ప్ర భుత్వ వర్గాలు యోచిస్తున్నట్టు వార్తలు రావడం స్వాగతించాల్సిన పరిణామం. మౌలిక వసతులు లేమితో ఇరుకైన భ వనాల్లో, క్రీడా ప్రాంగణాలు లేకుండా తరగతి గదుల్లో పరిమితికి మించి విద్యార్థులతో బోధన సాగిస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో విద్యావ్యవస వ్యాపార వస్తువుగా మారిన నేపథ్యంలో ఈ కమిషన్ అనేక సూచనలు చేసింది. పే స్కూల్స్, టెక్నో స్కూల్స్, ఇంటర్నేషనల్, ఈ–టెక్నో, ఒలంపియాడ్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలను కట్టడి చేయడానికి విద్యా కమిషన్ క్షేత్రస్థాయిలో పలు విద్యా సంస్థల యాజమాన్యాలతో, పేరెంట్స్ కమిటీలతో, విద్యావేత్తలతో, నిపుణులతో చర్చించడమే కాక, ఇతర రాష్ట్రాల్లోని విధి విధానాలను కూడా పరిశీలించి ప్రభుత్వానికి విలువైన సూచనలను అందించింది. రాష్ట్రంలోని ప్ర యివేట్ విద్యాసంస్థలు వాటి స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుండి రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు ఈ కమిటీ దృష్టికి వచ్చింది. గతంలో ఫీజుల ని యంత్రణ కోసం ప్రభుత్వం జీవో జారీ చేసి నా న్యాయపరమైన సమస్యలతో ప్రక్రియ ఆగిపోవడంతో ప్రయివేట్ పాఠశాలల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, గతం లో తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్ర యివేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతు న్నా పర్యవేక్షణ కరువైందని, విద్యా కమిటీని బంధనలను విద్యా సంస్థలు అటకెక్కించినా అడిగే నాథుడే లేరని గుర్తించిన కమి షన్ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసింది. తెలంగాణలో ప్రయివేట్ పాఠశాలలు అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల ని యంత్రణకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఒక రెగ్యులేటరీ కమిషన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేసి వాటికి చట్టబద్ధత కల్పించాలనే ప్రధానమై న సిఫార్సు చేసింది. రాష్ట్ర స్థాయి కమిషన్ చైర్మన్‌గా సుప్రీం కోర్టు/హై కోర్టు రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చెప్పింది. పాఠశాల యాజమా న్యాల ప్రతినిధులను, రిటైర్డ్ ప్రొఫెసర్లను, విద్యావేత్తలను, విద్యా శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉన్నతాధికారిని, ఒక చార్టెర్డ్ అకౌంటెంట్‌ను సభ్యులుగా నియమించా లి. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోని పాఠ శాలల ఫీజులను స్టేట్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్, మిగత జిల్లాల్లో ఫీజుల ఖరారు కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎఫ్‌ఆర్‌సీ ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించాలని కమిషన్ చెప్పింది. ప్రయివేట్ పాఠశాలలను 5 కేటగిరీలుగా విభజించి, వాటికి వేర్వేరు ఫీజులు ఖ రారు చేయాలని కమిషన్ సూచించింది. ఆయా పాఠశాలలకు ఉన్న స్థలం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హా ళ్లు, క్రీడా స్థలం, ఇతర సౌకర్యాల ఆధారం గా కేటగిరీలు, ఫీజులు నిర్ధారించాలని కమిషన్ పేర్కొంది. ఖరారు చేసిన ఫీజుల వివ రాలను పాఠశాల వెబ్‌సైట్లలో పెట్టి అంతే తీసుకోవాలి. మేనేజ్‌మెంట్లు అడ్మిషన్ ఫీజులు వసూలు చేయకుండా, ట్యూషన్ ఫీజును మాత్రమే తీసుకోవాలని కీలకమై న సిఫార్సు చేసింది. ఎప్పటికప్పుడు ఫీజులకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కూడా బహిర్గతం చేయాలని కమిషన్ కీలక సూచన చేసింది. నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూ లు చేసే విద్యా సంస్థలపై వెంటనే విచారణ జరిపి మొదటిసారి రూ. లక్ష జరిమానా వి ధించాలి. రెండోసారి ఆ సంస్థ నుండి అదే తప్పిదం అయినా మార్పు రాకపోతే ఆ పా ఠశాల అనుమతులను రద్దు చేయాలనే క ఠినమైన సిఫార్సులను కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పాఠశాలలో ఉండే గ్రం థాలయం, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌ కర్యాలతో పాటు టీచర్ల విద్యార్హతలు, పాఠశాలలో పనిచేసే ఉ పాధ్యాయుల సంఖ్య, పాఠశాల నిర్వహణకు అయ్యే ఖర్చుల ఆ ధారంగా ఫీజులు ఉండాలని కమిషన్ స్ప ష్టం చేసింది. అధికంగా ఫీజులు వసూలు చేసే అంశమే కాకుండా విద్యా ప్రమాణాలను పరిరక్షించడం, ఉపాధ్యాయుల సా మర్థ్యం పెంపు, పాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టడం, విద్యా హక్కు చట్టం అమలు వంటి అధికారాలను కూడా కమిటీలకు ఇవ్వాలని కమిషన్ సూచించింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రా ల్లో ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రయివేట్ పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడంతో ఫీజులపై కట్టడి లేకుండా పో యింది. ఉదాహరణకు దేశంలోని ఒక ప్ర ముఖ విద్యా సంస్థ ఉత్తరాది రాష్ట్రాల్లో వ సూలు చేసే ఫీజుల కంటే, హైదరాబాద్‌లోని తమ ఫ్రాంచైజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తోంది.

# మమతా వర్సెస్ పవన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 మహా కుంభమేళాను మృత్యు కుంభమేళాగా యూపీ ప్రభుత్వం మార్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ,యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన మమత యూపీ ప్రభుత్వం కుంభమేళా నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు. జనవరి 29వ తేదీన ప్రయోగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మృతి చెందారు. 60 మంది గాయపడ్డారు. గత శనివారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కుంభమేళాకు వెళ్లే రైలు ఎక్కే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో మరో 18 మంది మృత్యువాత పడ్డారు. కుంభమేళా అసెంబ్లీ వేదికగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. మహా కుంభమేళాను, యోగీ ఆధిత్యనాథ్ ప్రభుత్వం మృత్యుకుంభంగా మార్చి వేసిందని ఆరోపించారు. మృతుల సంఖ్యను తక్కువగా చూపించే ప్రయత్నం యూపీప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ప్రజలు, మీడియా చేసే విమర్శలు నుంచి తప్పించుకునేందుకు వందల మృత దేహాలను దాచి పెట్టారని ఆరోపించారు. మహా కుంభమేళాను తాను కూడా గౌరవిస్తానని, గంగా మాత అంటే ఎంతో గౌరవమని చెప్పుకొచ్చారు మమతా బెనర్జీ. అయితే యూపీ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను తీవ్రంగా తప్పుబట్టారు. యోగి సర్కార్ సరైన ఏర్పాట్లు చేయలేదని, చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని మమత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళాలో వీఐపీ సంస్కృతి నడిచిందని, ధనికుల కోసం లక్ష డేరాలు, చక్కటి ఏర్పాట్లు చేశారన్నారు. అదే రీతిలో పేదలకు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని యోగీ సర్కార్‌ను నిలదీశారు. పేద ప్రజలకు అవరమైన కనీస ఏర్పాట్లను యూపీ ప్రభుత్వం చేయలేదని, ఈ మహా కుంభమేళాను నిర్వహించడంలో ఎలాంటి ప్రణాళిక లేదని ఆగ్రహం వ్యక్తం



చేశారు. మమత బెనర్జీ చేసిన కామెంట్స్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. సనాతన ధర్మంపై కామెంట్స్ చేయడం నాయకులకు చాలా ఈజీ అయిపోయిందని మండిపడ్డారు. కోట్ల మంది విశ్వాసాలను దెబ్బతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల మంది ఒక చోటకు చేరినప్పుడు చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. జరిగిన దుర్ఘటనలకు విచారం వ్యక్తం చేయాల్సిందే కానీ విమర్శలు సరికాదని సూచించారు. రికార్డు స్థాయిలో కుంభమేళాకు భక్తులు – యూపీ ప్రభుత్వం37 రోజుల్లో 55 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చారని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది రికార్డుగా యోగీ సర్కార్ పేర్కొంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగం ప్రయాగ్ రాజ్‌లో ఫిబ్రవరి 14 నాటికి 50 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించారని వెల్లడించింది. ఈ నాలుగు రోజుల్లోనే మరో 5 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# సైబర్ మోసాలకు చెక్...

ముంబై, ఫిబ్రవరి 19, సైబర్ నేరాల కట్టడి ఇప్పుడో సవాల్‌గా మారింది. అమాయకులను మోసం చేసేందుకు.. ప్రతీ సందర్భాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. నేడు సామాన్యులకు అతిపెద్ద సమస్య ఆన్‌లైన్ స్కామ్, సైబర్ మోసం. తమ సౌలభ్యం కోసం ప్రతి చెల్లింపు, ప్రయాణ టికెట్ బుకింగ్ నుంచి ప్రతిదీ ఆన్‌లైన్‌లోకి వచ్చింది. క్రమంగా మోసాలకు కొత్త డిజిటల్ పద్ధతులు కనిపెడుతూనే ఉన్నారు. టెలిమార్కెటర్ల ముసుగులో అనేక మోసాలు జరిగాయి. నేటికీ స్కామర్లు ఈ పద్ధతిని ఎక్కువగా అమలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కానీ ఇప్పుడు స్కామర్లకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ సిద్ధమవుతోంది. సామాన్యులను కాపాడటానికి, స్పామ్ కాల్స్, మెసేజ్‌లను నియంత్రించడానికి ట్రాయ్ కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. టెలికాం రంగాన్ని నియంత్రించే ట్రాయ్, ఇప్పుడు స్కామ్ సంఘటనలను ఆపడానికి స్పామ్ కాల్స్, సందేశాలను అరికట్టడానికి సిద్ధమైంది. టెలి మార్కెటింగ్ కంపెనీలు కూడా దీని పరిధిలోకి తీసుకువచ్చేందుకుంది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా త్వరలో ఒక సంప్రదింపు పత్రాన్ని తీసుకురానుంది. ఇది టెలి మార్కెటర్లను నియంత్రించడానికి ఒక చట్రం కావచ్చు. స్కామర్లు స్కామ్ చేయడానికి సాధారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి అయిన టెలిమార్కెటింగ్ కాల్స్, వాటి లను పర్యవేక్షించడానికి నిబంధనలు ఉండవచ్చు. స్పామ్ కాల్స్, సందేశాలను నియంత్రించడానికి ఇప్పటికే ఉన్న నియమాలు ఇంకా వాటి ప్రభావాన్ని చూపించడం లేదు. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు, ట్రాయ్ ప్రణాళికను టెలికాం కంపెనీలు చాలా విమర్శిస్తున్నాయి. స్పామ్‌ను నియంత్రించడానికి ప్రస్తుతం రూపొందించిన నియమాలు ప్లేయర్‌లు, టెలి మార్కెటర్‌ల వంటి ప్రధాన వాటాదారులను మినహాయించాయని రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ మరియు వొడాఫోన్ ఐడియా వంటి కంపెనీలు చెబుతున్నాయి. అదే సమయంలో, దీనిపై కొత్త నిబంధనలు ఎప్పుడు తీసుకువస్తావెూ, అప్పుడు అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి

తీసుకుంటామని ట్రాయ్ తెలిపింది. వారి ఆందోళనలను తొలగించడానికి కృషి చేస్తామని ట్రాయ్ చెబుతోంది. టెలికాం కంపెనీల అతిపెద్ద ఆందోళన ఏమిటంటే వారు టెలి మార్కెటింగ్, వాటి ప్లాట్‌ఫామ్‌లకు మౌలిక సదుపాయాల ప్రదాత మాత్రమే. కానీ స్పామ్‌ను ఆపడానికి, అదనపు నియమాలు, నిబంధనలు, నిర్వహణ ఖర్చులను వాటిపై విధించడం జరుగుతుంది. ఇదిలావుంటే, భారతదేశంలో ప్రతిరోజూ 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. ఈ విధంగా, ప్రతి నెలా దేశంలోని అన్ని టెలికాం వినియోగదారులకు మొత్తం 55 బిలియన్ వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, వీటిలో స్పామ్‌ను గుర్తించడం సంక్లిష్టమైన, ఖరీదైన పని. ఈ నేపథ్యంలో ఆందోళన వ్యక్తమవుతోంది. చూడాలి మరీ ట్రాయ్ తీసుకువచ్చే కొత్త నిబంధనలు ఏమేరకు సామాన్యులకు సైబర్ క్రైమ్ నుంచి రక్షణగా ఉంటాయో..!

# రీ సర్వే రాజకీయం...

హైదరాబాద్, ఫిబ్రవరి 19, తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. తొలిరోజు రీసర్వేకు మంచి స్పందన వచ్చిందన్నారు అధికారులు. ఈనెల 28వరకు రీసర్వే కొనసాగుతుందని.. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు అధికారులు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. తొలి దశ కులగణనలో పాల్గొననివారు తమ ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్, పోస్టల్ పిన్‌కోడ్ లాంటి వివరాలను కాల్ సెంటర్‌కు అందజేస్తున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఆ డీటెయిల్స్ ఆధారంగా సర్వే అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. ఛైర్మన్ నిరంజన్ సహా బీసీ కమిషన్ సభ్యులు.. రాపోలు జయప్రకాశ్, సురేందర్ కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ చాంద్రాయణగుట్ట కుమ్మరివాడి బస్తీలో తిరిగారు. గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇంటికెళ్లి.. కులగణనలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్ఈలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది.

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..

రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కులంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందంటున్న కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలని.. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్ అంటూ పేర్కొన్నారు. 10 శాతం ముస్లింలను బీసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుందన్నారు. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలన్నారు. హిందూ బీసీలకు 42శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుందంటూ బండి సంజయ్ పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ చేసిన కులగణనను ఒక్క కులసంఘం కూడా ఆమోదించలేదని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడం లేదని ఆరోపించారు.. ఇక ఈ రీ సర్వేతోనైనా కులాల లెక్క తేలుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తారా అని కులసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

# అయోధ్యలో కుట్ర భగ్నం

లక్నో, ఫిబ్రవరి 19 అయోధ్యలోని రామమందిర పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ ఎగురుతూ కనిపించడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా అధికారులు డ్రోన్‌ను నేలకూల్చారు. ఆలయానికి సమీపంలో ఇలాంటి ఘటనలు జరగడం భద్రతాపరమైన ఆందోళనలను రేకెత్తించింది.. వాస్తవానికి రామమందిర ప్రాంతంలో, ఆలయానికి దగ్గరగా డ్రోన్లు ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధం విధించింది.. అయితే, యాంటీ డ్రోన్ వ్యవస్థను పరీక్షిస్తున్న సమయంలో ఈ అనుమానాస్పద డ్రోన్ గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను నేలకూల్చినట్లు ప్రకటించారు. రామాలయం ప్రాంతంలో గందరగోళం సృష్టించేందుకు, పెద్ద సంఖ్యలో భక్తులను చంపేందుకు ఇది ఒక లోతైన కుట్ర అంటూ పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందన్న పోలీసులు మరిన్ని వివరాలు ఇవ్వడానికి నిరాకరించారు. ముందుగా, బాంబు నిర్వీర్య దళం డ్రోన్ కెమెరాను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి భద్రతా ముప్పు లేదని నిర్ధారించిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రామ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. డ్రోన్ ను నేలకూల్చిన తర్వాత.. వెంటనే రంగంలోకి అధికారులు అనుమానిత వ్యక్తిని గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.. ప్రాథమిక విచారణలో, నిందితుడు హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిసింది. ఆలయ భద్రతను మరింత మెరుగు పరిచేందుకు నూతన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలు నిర్ణయించాయి. రామమందిర పరిసరాల్లో డ్రోన్ల నిషేధాన్ని మరింత కఠినతరం చేస్తున్నట్లు భద్రతా అధికారులు ప్రకటించారు. ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా డ్రోన్ ఎగురుతున్నా, యాంటీ డ్రోన్ వ్యవస్థ వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. రామమ ందిరం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా, భద్రతా చర్యల్లో ఎటువంటి లోపం ఉండకూడదని.. ఈ ఘటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులు నిర్ణయించారు.

# నేడు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం




ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించబడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించడానికి చేయవలసిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్యసమితి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 పై తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపబడింది. విధులు...సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడంఅంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధవ్యాలు ఏర్పాటుచేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడంవిలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

మేడ్చల్,మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కేశవనగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ కాశీ విశ్వనాథ ఆలయాలు తక్కువ సంఖ్యలో ఉంటాయి, బొడుప్పల్ లో ఈ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలందరికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలి. ఎన్నో ఏండ్లుగా పూర్తి కానీ ఘట్కేసార్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అయ్యాయి. పదేండ్లుగా పూర్తికాని సొంత ఇల్లు కలను మా హయంలో పూర్తి చేస్తున్నాము. కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ప్రజలపై,రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రి వర్గం పై ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.



# ఢిల్లీని దాటేసిన భాగ్యనగరం

హైదరాబాద్, ఫిబ్రవరి 19,హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది.తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ –2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు.అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది.2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మె?త్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# ఖమ్మంలో చర్చి ఫాదర్ 100 కోట్ల స్కామ్

ఖమ్మం, ఫిబ్రవరి 19, ఖమ్మంలోని ఓ చర్చి పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సాయంతో ప్రజలకు దగ్గర అయ్యారు. ఆయన సాయంతో పలు ప్రాంతాలకు చెందిన క్రిస్టియన్‌లను మెటా ప్లస్‌లో భాగస్వాములు చేశారు. కంపెనీ నిర్వాహకుడిగా చెప్పుకున్న నవీన్‌కు పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సమీప బంధువు కావడంతో వాళ్ల పని సులువు అయింది. ఇన్వెస్ట్ మెంట్ చేస్తే రోజూ 1 పర్సంట్ ప్రాఫిట్ వస్తుందని ప్రచారం చేశారు. నెలలో 20 రోజులు అమౌంట్ వస్తుందని నమ్మించారు. 1లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 10 నెలల్లో డబుల్ అమౌంట్ వస్తుందని చెప్పారు.కంటిన్యూగా పెట్టుబడి పెట్టిన వారికి దుబాయ్, గోవా ట్రిప్పులకు తీసుకెళ్తామని ఆఫర్లు చేశారు. దీంతో స్థానికులు భారీగా పెట్టుబడులు పెట్టారు. ఇన్వెస్ట్ చేయడమే తప్పా.. ఇన్ కమ్ రావడంలో లేదని గ్రహించారు. దీనిపై మెటాప్లస్ నిర్వాహకులను ప్రశ్నించారు. క్వశ్చన్ చేస్తే రౌడీలతో బెదిరించారని చెబుతున్నారు బాధితులు. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులను బాధితులు ఆశ్రయించగా మెటాప్లస్ నిర్వాహకుల మోసం బయటపడింది. ఏకంగా 100 కోట్ల రూపాయలు దోచేశారని తేలింది.ఇదిలా ఉంటే.. కడప జిల్లా డ్వాక్రా గ్రూపులో ఆర్ పీ చేతివాటం చూపించారు. బినామీ పేర్లతో 10 లక్షల రూపాయలు దోపిడీ చేసినట్లు సమాచారం. న్యాయం కోసం ఎమ్మెల్యేని కలిశారు బాధితులు. తమ పొదుపు డబ్బులు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారుల ముందే డ్వాక్రా సభ్యులను దుర్భాషలాడుతూ దాడికి దిగాడు ఆర్.పీ. వన్ టౌన్ పీఎస్ లో ఆర్ పీ పై ఫిర్యాదు చేశారు డ్వాక్రా మహిళలు.

# రేవంత్ రెడ్డి సోదరుడికి ప్రభుత్వ మర్యాదలా ?

హైదరాబాద్,వార్డు మెంబర్ కూడా కాని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి కి కలెక్టర్ సలాం కొట్టొచ్చు. పోలీసులు ఎస్కార్ట్ ఇవ్వొచ్చు. ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులు పంచొచ్చు అని బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యానించారు.బుధవారం నాడు అయన ఎక్స్ లో ప్రకటన చేసారు. తిరుపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయొచ్చు . ఆయనకు పాఠశాల విద్యార్థులను నడి ఎండలో నిలబెట్టి పూలుచల్లి స్వాగతం పలకొచ్చు. వారితో ఆయనకు అధికార యంత్రాంగం దగ్గరుండి సెల్యూట్ కొట్టించవచ్చు. ఏ అర్హత లేకున్నా అధికారిక వేదికపై కలెక్టర్ ను వెనక్కు నెట్టి వేదికను పంచుకోవచ్చు, పొంగులేటి పుట్టిన రోజున విద్యార్థులను ఎండలో నిలబెట్టి శుభాకాంక్షలు తెలియజేయవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి కి ఎస్కార్ట్ సదుపాయం కల్పించవచ్చు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, 14 ఏండ్లు అహింసాయుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, అస్థిత్వాన్ని చాటిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా అని ప్రశ్నించారు.కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు చేస్తే సరూర్ నగర్ పాఠశాల హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేస్తారా? కెసిఆర్ పుట్టిన రోజున హైదరాబాద్ ఫ్లెక్సీలు కడితే చించేస్తారా? ఐఏఎస్, ఐపీఎస్ లంటే గౌరవం లేదు. సహచర మంత్రుల మీద నమ్మకం లేదు. అత్యున్నత పదవిలో ఉండి ఇంత అభద్రతా భావమా సిగ్గు సిగ్గు అని వ్యాఖ్యానించారు

# మద్దతుపై గులాబీలో అయోమయం

హైదరాబాద్, ఫిబ్రవరి 19, రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో తమ పార్టీ ఇంకా బలంగానే ఉందని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మాత్రం దూరంగా ఉండిపోయింది. ఎప్పుడంటే అప్పుడు ఎన్నికలకు సిద్ధం అంటూ ప్రకటనలు అయితే చేస్తున్నారు కానీ ఎన్నికల బరిలోని దిగేందుకు మాత్రం సై అనడం లేదు. ఇప్పుడు తెలంగాణాలో జరుగుతున్న కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండడంతో.. ఆ పార్టీలోని నేతలు, కార్యకర్తలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఎవరి గ్రూప్ పాలిటిక్స్ వాళ్లు చేసుకుంటూ.. తమ ప్రచారాలతో సామాన్య కార్యకర్తలకు పిచ్చెక్కిస్తున్నారు. ఎవరికి మద్ధతుగా నిలవాలో అధిష్టానం స్పష్టంగా చెప్పకపోవడం, జిల్లా స్థాయి నేతలూ ఒక మాట మీదకు రాలేకపోవడంతో.. తలా ఓ దిక్కులో ఇష్టారీతిన ప్రచారం చేసుకుంటున్నారుఎన్నికలు జరగనున్న జిల్లాల్లోని పార్టీ నేతలు గ్రూపులుగా విడిపోయారు. బయటా, సోషల్ మీడియా ద్వారా తమకిష్టం వచ్చిన నేతలకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారు. మరో వారం రోజులైతే ప్రచారం ముగియనుండగా, ఇప్పటికీ.. ఏ అభ్యర్థికి, ఏ ప్రాతిపదికన మద్దతు ఇవ్వాలనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది. పైగా.. జిల్లా నేతల్లోనూ ఎవరి దారి వారిదే కావడంతో.. క్యాడర్ మిగతా పార్టీలు, నేతల వైపు ఎవరికిష్టం వచ్చినట్లు వాళ్లు వెళ్లిపోతున్నారు.కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పోటీలో నిలుచోలేదు. పలువురు బలమైన అభ్యర్థులు టికెట్ల కోసం ప్రయత్నించినా.. బీ–ఫాం ఎవ్వరికీ ఇవ్వలేదు. అప్పటి వరకు పార్టీ తరఫున పోటీలో నిలుచోవచ్చని కలలు కన్న అభ్యర్థులు పార్టీ అధిష్టానం తీరుతో అవ్వాక్కయ్యారు. జమిలి వస్తే మనమే గెలుస్తామని ఓ వైపు కేసీఆర్ అదరగొడుతుంటే.. పోటీలో నిలుచునేందుకు సిద్ధమని వస్తున్నా, వద్దని అంటుంటే ఏం అర్థం కాని పరిస్థితి. ఈ అయోమయం తాజాగా జిల్లాల్లో మద్ధతు ప్రకటించాల్సిన అభ్యర్థులు ఎవరు అనే వరకు కొనసాగుతూనే ఉంది.పార్టీ నుంచి టికెట్లు ఆశించి భంగ పడిన చాలా మంది మనస్థాపానికి గురయ్యారని చెబుతున్నారు. దాంతో పాటే ఏళ్లుగా పార్టీలో కష్టపడినా గుర్తింపు దక్కని, ఎలాంటి పదవులు లభించని చాలా మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. అలాంటి వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కీలక నేత, మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఫార్వర్డ్ బ్లాగ్ పార్టీలో చేరిపోయారు. ఆయన ఇప్పటికీ ప్రచారంలో కేసీఆర్ ఫోటోను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి, తమ అధినేత ఫోటోతో ప్రచారంలో ఉన్నా కానీ.. బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం రవీందర్ సింగ్ కు మద్ధతుగా రావడం లేదని టాక్ నడుస్తోంది. ఆయన మాత్రం కేడర్ అంతా తన వెనుకే ఉన్నారని చెబుతున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు.జిల్లా పార్టీ నేతలు సైతం ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో.. పార్టీ జిల్లా నేతలు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతు ఇస్తున్నారంట. బహిరంగంగానే మద్ధతు ప్రకటనలు చేస్తున్న సదరు నేతలు.. సోషల్ మీడియా వేదికగానూ మద్ధతు ఇస్తున్నట్లు పోస్టర్లు క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారు. తొలుత ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించారు. అక్కడ నిరాదరణ ఎదురు కావడంతో బీఆర్ఎస్ కారు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. కానీ.. అక్కడా అలాంటి పరిస్థితులే ఉన్నాయని తెలియడంతో చివర్లో బీఎస్పీ పార్టీ చెంతకు చేరి పదవిపై ఆశ పెట్టుకున్నారు. వీరిద్దరు బీఆర్ఎస్ పార్టీ అధినేతలు, కీలక నాయకుల మద్ధతు తమకే ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం క్షేత్రస్థాయి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ఎలాంటి సమాచారం లేదు.ఇప్పటికే.. వీరిద్దరు బలమైన సపోర్టు ఉన్న నేతలే కావడం, బీఆర్ఎస్ స్థానిక నేతల నుంచి కాస్త మద్ధతు అందుకుంటున్నట్లు చెబుతున్న నేపథ్యంలోనే మరో ఇండిపెండెంట్ అభ్యర్థి శేఖర్ రావు సైతం తనకు బీఆర్ఎస్ పార్టీ అండదండలున్నాయని చెబుతున్నారు. ఆ పార్టీ శ్రేణుల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు బీఆర్ఎస్ తమకే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించినా కానీ.. అధిష్టానం మాత్రం సైలెంట్ గానే ఉంది. దీనితో బీఆర్ఎస్ శ్రేణులు ఇటు ప్రచారం చేయలేక, అటు బహిరంగంగా మద్దతు ఇవ్వలేక అయోమయానికి గురి అవుతున్నారు.ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల్లో ఏదో ఒక అభ్యర్థికి మద్దతు ఇవ్వాలనే డిమాండ్ క్రమంగా ఆయా జిల్లాల్లో పెరుగుతుంది. అలా చేసి అభ్యర్థుల్ని గెలిపించుకోగలిగితే.. పార్టీ ఇంకా బలంగా ఉందనే సంకేతాలు రాష్ట్ర రాజకీయాల్లోకి వెళతాయని అంటున్నారు. కానీ.. అధిష్టానం పెద్దలు ఏం ఆలోచిస్తున్నారో తెలియన ఆయోమయ స్థితిలో జిల్లా క్యాడర్ కు పెద్ద సమస్యే వచ్చిపడినట్లుందంటున్నారు పార్టీ కార్యకర్తలు.

# గ్రేటర్ లో వస్తే... తిష్ట వేస్తున్నారంతే....

హైదరాబాద్, ఫిబ్రవరి 19, గ్రేటర్ అధికారుల తీరు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఏదో ఒక ఫ్రాడ్ బయటికి వస్తూనే ఉంటుంది. దీనికి ఏ స్థాయి అధికారి అయినా అతీతం కాదన్న టాక్ వినిపిస్తోంది. బల్దియా ఆఫీసర్లు నగరవాసులకు వసతులు కల్పించడం, సేవలు అందించడం ఏమో గానీ..ఫుల్ జల్సా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రేటర్కి వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్..కాస్ట్ లీ ఫోన్లు..ఏసీ కార్లు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారట. ప్రభుత్వ కార్లను సొంతకార్లలాగా వాడుకుంటున్నారన్నట. గ్రేటర్ లిమిట్స్‌లోనే కాదు సిటీ పరిధి దాటి వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వ కార్లనే వాడుతున్నారు. ప్రతిరోజు 50 కిలోమీటర్లు తిరగకపోయినా 100 కిలోమీటర్లకుపైగా తిరిగినట్లు డీజిల్ కూపన్లు యూజ్ చేస్తున్నట్లు అలిగేషన్స్ వస్తున్నాయి.గడపదాటకపోయిన మేయర్, డిప్యూటీ మేయర్ల వాహనాలకు కూడా వందల లీటర్ల డీజిల్ వాడుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట. ప్రతి రోజు 15 లక్షల రూపాయలకుపైగా డీజిల్ ఖర్చు చూపెడుతున్నారని బల్దియా కిందిస్థాయి సిబ్బందే చెప్తున్నారు. హాలీడే రోజు కూడా డీజిల్ ఖర్చు అవుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట బల్దియా ఆఫీసర్లు.ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న డబ్బులను బల్దియా అధికారులు నీరులా ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అవసరం ఉన్నా లేకపోయినా డిపార్ట్మెంట్ కాకపోయినా గ్రేటర్ లో తిష్ట వేస్తున్న కొంతమంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారట.ఒకసారి బల్దియాకు వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్లు, వేల రూపాయల ఫోన్లు, లక్షల రూపాయల విలువ చేసే కార్లు కావాల్సిందే అంటూ తమ కోరికల చిట్టా విప్పుతున్నారట. బల్దియాలో కార్లతో పాటు ప్రైవేటు కార్లు దాదాపు 750 వరకు ఉన్నాయి. వీటి కోసం ప్రతి నెల కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఇన్నోవాలు..స్కార్పియోలు..బొలెరోలు ఉన్నాయి. వీటికి ఆయా విభాగాల అధికారులకు 200 నుంచి 280 లీటర్ల డీజిల్ ప్రతి నెల సమకూరుస్తుందిగ్రేటర్ ఇందులో చాలామంది ఇంటికి ఆఫీసుకు మాత్రమే కార్లను వాడుతుంటారు. అందుకోసం వారు ప్రతి రోజు 30 నుంచి 50 కిలోమీటర్లలోపు మాత్రమే తిరుగుతారు.కానీ 100 కిలోమీటర్ల దూరం తిరిగినట్లుగా డీజిల్ కూపన్స్ వాడుతున్నారట. అయితే తిరిగిన కిలోమీటర్ల రీడింగ్ బట్టి కాకుండా..అధికారులు చెప్పే కిలోమీటర్ల లెక్కకే డీజిల్ ఇవ్వడంతో అక్రమాలు జరుగుతున్నాయట. ఎన్ని కిలోమీటర్లు తిరిగారు అని క్యాలిక్యులేటెడ్‌గా ఇష్టం వచ్చినట్లు డీజిల్ కూపన్లు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బల్దియా సమకూర్చిన ఈ కార్ల సౌకర్యాన్ని కొంతమంది అధికారులు తమ టూర్లకు వెళ్లేందుకు కూడా వాడుకుంటున్నారట.ఇక గ్రేటర్ మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు కూడా ప్రతినెలా 1000 లీటర్ల డీజిల్ వరకు వాడుకునే అవకాశం ఉంది. అయితే ఇందులో ఐఏఎస్ అధికారులు సరైన పద్ధతుల్లో వాహనాలను వాడుతున్నప్పటికీ..మేయర్ డిప్యూటీ మేయర్లు ఎక్కడికి తిరగకపోయినా ఫుల్ డీజిల్ కూపన్లను యూజ్ చేస్తున్నట్లుగ్రేటర్ లో టాక్ వినిపిస్తోంది.ఎన్నికల సమయంలో మోడల్ కూడా కండక్ట్ అమల్లో ఉన్న రోజుల్లో కూడా ..ఈ ప్రజాప్రతినిధులు 800 నుంచి 900 లీటర్ల డీజిల్ యూజ్ చేసినట్లుగా లెక్కలు చెబుతున్నాయి. మేయర్, కమిషనర్ పేషీల్లో పనిచేస్తున్న కిందిస్థాయి అధికారులకు కూడా కారు సౌకర్యం కల్పించడం చర్చనీయాంశం అవుతోంది.ఇక నగర పౌరుల సేవల కోసం కేటాయించిన కార్లను కొంతమంది అధికారులు తమ కుటుంబ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నట. ఆ కార్లతో ఔటర్ రింగ్ రోడ్డు దాటి జిల్లాల్లో కూడా తిరిగిన అధికారులు ఉన్నారట. సెలవు రోజుల్లోనే కాదు వర్కింగ్ డేస్‌లో కూడా సిటీ లిమిట్ దాటి తిరుగుతున్నారట. గ్రేటర్ కార్లకు వేరే జిల్లాల్లో ఓవర్ స్పీడ్, రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ చలాన్లు క్రియేట్ అవుతున్నాయంటే..అధికారులు ఏ రేంజ్‌లో కార్లను మిస్ యూస్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఇంతటితో మాత్రమే ఆగకుండా కొంతమంది అధికారులు బల్దియాకు రాగానే తమ సొంత కారును అద్దె కారుగా మార్చుకుంటున్నారు. గ్రేటర్లో పనిచేసినన్నీ రోజులు ఆ కారుకు ఎంచక్కాగా అద్దె రూపంలో డబ్బుల్ని తమ జేబులో వేసుకుంటున్నారు. వీటిన్నింటిని గుర్తించిన కమిషనర్ ఇలంభరితి పూర్తి డిటేయిల్స్ ఇవ్వాలని అధికారులకు నోటీసులు ఇచ్చారు. అయితే ఆఫీసర్లు ఇచ్చే వివరాలు ఆధారంగా బల్దియా కమిషనర్ ఎలా స్పందించబోతున్నారన్నది ఉత్కంఠ రేపుతోంది.

# దళపతి సింహగర్జనేనా

హైదరాబాద్, ఫిబ్రవరి 19,)రెండు దశాబ్దాలకు పైగా ఉమ్మడి రాష్ట్రంలోనూ? ఇప్పుడు తెలంగాణలోనూ ఆయన సెంట్రిక్‌గానే పాలిటిక్స్ నడుస్తూ వచ్చాయి. కేసీఆర్ పేరు తలవని రోజంటూ లేకుండా రాజకీయాలు నడిచాయి. అయితే ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనంగా ఉండటం కొన్నాళ్లుగా హాట్ టాపిక్‌గా మారింది. మధ్య మధ్యలో అప్పుడప్పుడు..తనను కలిసిన నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ మాట్లాడిన మాటలు ట్రెండింగ్ అవుతూనే ఉన్నాయి.అయితే సార్ మౌ నం ఇక వీడినట్లేనన్న టాక్ గులాబీదళంలో విన్పిస్తోంది.. పొలిటికల్‌గా ఫుల్ యాక్టీవ్ కాబోతున్నారన్న చర్చ గత కొంతకాలం కొనసాగుతూ ఉంది. సరిగ్గా ఇదే టైమ్‌లో కేసీఆర్ బర్త్ డే చాలా గ్రాండ్‌గా నిర్వహించారు గులాబీసైనికులు. గతంలో ఎప్పుడూ లేనట్లుగా తెలంగాణ భవన్‌లో సంబరాలు హోరెత్తాయి. ఎర్రవెల్లిలోని గులాబీ బాస్ వ్యవసాయ క్షేత్రానికి అభిమానులు, కార్యకర్తలు పోటెత్తారు. బర్త్ డే తర్వాత సరిగ్గా వన్ డే గ్యాప్‌లోనే బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశానికి ప్లాన్ చేశారు కేసీఆర్.. తెలంగాణ భవన్‌లో నిర్వహించే మీటింగ్‌కు రాష్ట్ర కార్యవర్గం, జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జులు హాజరుకానున్నారు. లోక్‌సభ పోల్స్‌లో ఘోర ఓటమి తర్వాత.. గులాబీ బాస్ నిర్వహిస్తున్న పార్టీ కార్యవర్గం సమావేశం ఇదే.ఈ భేటీలో భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని టాక్. పార్టీకి జోష్‌నిచ్చేలా కేసీఆర్ భారీ ప్రణాళికతో రంగంలోకి దిగబోతున్నారని చర్చించుకుంటున్నారు గులాబీ నేతలు. ఈ నెలాఖరులో సభ పెట్టాలనుకుంటున్నామని ఇప్పటికే జహీరాబాద్ కార్యకర్తల సమావేశంలో చెప్పారు కేసీఆర్. అయితే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27తో ముగియన్నాయి. ఫిబ్రవరి 28న లేకపోతే మార్చి ఫస్ట్ వీక్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారట గులాబీ బాస్. అంతే కాదు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుల నియామకంతో పాటు పార్టీ మారిన పది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇంచార్జుల నియామకం కూడా చేయనున్నారట. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా రీషఫ్లింగ్ చేయాలని భావిస్తున్నారట. పొలిట్ బ్యూరోలో కొత్తవారికి అవకాశం కల్పించే ఆలోచన కూడా చేస్తున్నారట. యంగ్ లీడర్లకు పార్టీ పదవులు ఇస్తే రాబోయే నాలుగేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడుతారని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్.మార్చి ఫస్ట్ వీక్‌లో నిర్వహించే సభలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్. జనగామ, గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎక్కడో ఓ చోట సభ పెట్టాలని అనుకుంటున్నారట. కామారెడ్డిలో బీసీ సింహగర్జన పెట్టాలనుకున్నప్పటికీ కాంగ్రెస్ సర్కార్ రీసర్వే అంటూ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో బీఆర్ఎస్ కాస్త ఆలోచనలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది.అయితే రైతుల సమస్యలపై ప్రత్యేకంగా ఓ సభ నిర్వహించి రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్స్‌పోజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి వచ్చే ఏప్రిల్ 27కు 25ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారట. దాంతో క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపి..ఇకపై జిల్లాల పర్యటనలు, సమస్యలపై ఎప్పటికప్పుడూ స్పందిస్తూ జనంలోనే ఉండాలని భావిస్తున్నారట గులాబీ బాస్.అయితే అధికారం కోల్పోయిన జరుగుతున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశంపై ఆసక్తి కొనసాగుతోంది. కేసీఆర్ మళ్లీ రాజకీయంగా యాక్టీవ్ కానున్నారని..కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడేందుకు బీఆర్ఎస్ క్యాడర్‌ను సిద్ధం చేస్తారని అంటున్నారు.

# బతుకమ్మ కుంటకు ఊపిరి

హైదరాబాద్, ఫిబ్రవరి 19,గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు, కుంటల సంరక్షణ, పునరుద్ధరణకు హైడ్రా పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బఫర్ జోన్లలో, నాళాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు.. చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో అంబర్‌పేటలో బతుకమ్మకుంటలో తవ్వకాలు చేపట్టంది హైడ్రా. మోకాల్లోతు తవ్వగానే బతుకమ్మకుంటలో నీళ్లు వచ్చాయంటూ సోషల్ మీడియాలో కొంత మంది వీడియోలను షేర్ చేస్తున్నారు. బతుకమ్మకుంట బతికే ఉందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాస్తున్నారు. అది పైప్ లైన్ పగలడం వల్ల వచ్చిన నీరని మరి కొంత మంది పోస్టు చేస్తున్నారు. దీంతో ఇది చర్చనీయాంశంగా మారింది. ఇది నిజమేనా..? బతుకమ్మకుంటలో 5 అడుగుల లోతు తవ్వగానే గంగమ్మ ఉబికి వచ్చిందా? వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..హైడ్రా పుణ్యమాని మళ్లీ జీవం పోసుకున్న 'బతుకమ్మ కుంట'. కబ్జా కోరల్లో చిక్కుకున్న బతుకమ్మ కుంటను పునరుద్ధరిస్తున్న హైడ్రా. మోకాలు లోతు మట్టి తీయగానే బయటపడ్డ చెరువు ఆనవాళ్లు – ఎక్స్ (ట్విట్టర్)లో హైడ్రా పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ వ్యాఖ్యలు రాశారు. 'పూడిక తీత పూర్తయితే, పూర్వపు జలకళ సంతరించుకోనున్న చెరువు. "హైడ్రా" హైదరాబాద్ జలవనరులకు రక్ష. ఆ జలవనరులను భవిష్యత్ తరాలకు అందించడమే రేవంతన్న ఆకాంక్ష' అని రాసుకొచ్చారు. మార్పు మెదలైంది అనే పేరుతో ఉన్న ఎక్స్ హ్యాండిల్ నుంచి కూడా ఇదేవిధంగా పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో హైడ్రా తవ్వకాలకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ.. 'శభాష్ హైడ్రా.. బతుకమ్మ కుంటకు ప్రాణం పోసిన హైడ్రా. హైడ్రా తవ్వకాల్లో బయటపడిన బతుకమ్మకుంట. మోకాళ్ల లోతుకే ఉప్పొంగిన గంగ. స్థానికుల ఆనందం. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ ఇప్పటివరకూ నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు' అని రాశారు.ఇదిలాఉండగా.. 'హైడ్రా మరోసారి అత్యుత్సాహం. బతుకమ్మ కుంటలో మోకాలి లోతులోనే నీళ్లు వచ్చాయంటూ గొప్పలు. తవ్విన చోట పైప్ పలగడంతో బయటికి వచ్చిన నీళ్లు. ఉప్పొంగిన గంగా అంటూ ప్రచారం' అంటూ మరి కొంత మంది యూజర్లు పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో మోకాల్ల లోతుకే నీళ్లు వచ్చాయా, లేదా కనుకొనేందుకు పలువురు బతుకమ్మ కుంట వద్దకు వెళ్లి స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. హైడ్రా అధికారులు.. సాయంత్రం జలమండలి అధికారులను సంప్రదించారు. దీంతో జలమండలి అధికారులు అక్కడికి వచ్చి పరిశీలించారు. అది భూమి నుంచి వచ్చిన నీరేనని, అక్కడ ఎలాంటి పైప్ లైన్ లేదని చెప్పారు. బతుకమ్మ కుంటలో వచ్చింది ఊట నీరేనని, సోషల్ మీడియాలో కొంత మంది చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేసింది.'బతుకమ్మ కుంటలో ఎలాంటి డ్రైనేజీ పైపు లైన్లు లేవని జలమండలి అధికారులు స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటలో వేరే చోట తవ్వినా నీళ్లు రావడంతో.. ఊట నీరుగానే పరిగణించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణలో భాగంగా హైడ్రా తవ్వకాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ తవ్వకాల్లో ఊట నీరు వస్తే.. అది డ్రైనేజ్ లైన్లు పగిలి వచ్చిన మురుగు నీరుగా కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు పనికట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని నమ్మవద్దని హైడ్రా కోరుతోంది' అని హైడ్రా అధికారిక హ్యాండిల్ నుంచి పోస్టు చేశారు.40 ఏళ్ల కింద బతుకమ్మ కుంట విస్తీర్ణం 16 ఎకరాలుగా ఉండేది. ప్రస్తుతం దీని విస్తీర్ణం 5.15 ఎకరాలుగా ఉంది. బతుకమ్మకుంట పునరుద్ధరణకు హైడ్రా చర్యలు చేపట్టింది.

# సిక్కోలు వైసీపీలో తలోదారి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19, ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు.ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.కలివరం పంచాయతీ సర్పంచ్ గా కొర్లకోట సనపల లక్ష్మన్నాయుడు.. టీడీపీ లీడర్ అల్లుడు తమ్మయ్యపేట గ్రామం కోట గోవింద రావు కూడా మెయిన్ రోడ్డులో వైసిపి ఆఫీసు జిల్లా వైసిపి అధికారప్రతినిధి హోదాలో ఏర్పాటు చేసి కుమారుడుతో సజ్జల, విజయసాయి. జగన్ ని అడపా దడపా కలుస్తూ నేను రెడీ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి మాదిరిగా కాంగ్రెస్ ను వీడి ఆ కుటుంబంతో విభేదించి ఆగర్భ రాజకీయ శత్రువైన తమ్మినేనికి ముస్సిపల్లో వెన్ను దన్నుగా నిలిచిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ కూడా ఇంచార్జ్ పదవి ఆశించి తాను కూడా ఎన్నికలకు సై అంటున్నారు. గత ఎన్నికలలో పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా 10 వేల ఓట్లు పొందిన సువ్వారి గాంధీ మళ్లీ వైసీపీలోకి కిల్లి జోక్యంతో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కిల్లి ఒక్క సరుబుజ్జిలికి ఆమదాలవలస మునిసిపల్లో మాత్రమే ప్రభావం చూపిస్తారు. చింతాడ మునిసిపల్ బూర్జ సరుబుజ్జిలిలో ప్రభావం చూపిస్తారు. ఇక తమ్మినేని సీతారాం ఆమదాలవలసలో తనకంటూ ఒక వర్గం అభిమానులు ఐతే ఉన్నారు. కుమారుడు చిరంజీవి అందరితో తండ్రి మార్క్ తో వెళుతున్నా.. ఈయనపై కూడా ఆ ప్రచారం ఉంది. అధిష్టానం మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ పార్లమెంట్ స్థానంలో తమ్మినేని ద్వారా కింజరాపు కోట గోడలు బద్దలు కొట్టించాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డుతో దువ్వాడ, పేరాడలతో భంగ పడ్డా ఎలాగైనా సీతారాంతో ఆ కోరిక నెరవేర్చు కోవాలనే సంకల్పంతో వైసీపీ ఉంది.అసెంబ్లీ సీటుపై ఉన్న ఇష్టం పార్లమెంట్ స్థానంపై లేదు. అధిష్టానం కాదు అంటే కొడుకుకి అసెంబ్లీ సీటు, తాను ఎంపీగా పోటీ చేసే ప్రతి పాదన సిద్ధం చేస్తున్నారు. అధిష్టానం కాదు అంటే కిల్లి పేరు అసెంబ్లీకి సిఫార్సు చేసేలా పావులు కదుపు తున్నారు. టీడీపీ ఇక్కడ బలంగా వున్న జెన్కో పవర్ ప్లాంట్ నెత్తిన పెట్టుకుని వివాదాలను కొని తెచ్చుకోవటం వైసిపికి లాభం చేకూర్చింది టీడీపీ అధిష్టానం. ఇప్పటికే ఒంటరిగా పోరాటం చేస్తూ ముందుకు పోయే కూన వైసిపికి పని కల్పించారు. ఇటీవల వైసిపి సానుభూతి పరులు జొన్నవలస, నెల్లిపర్తి గ్రామస్తుల ఇళ్ల కూల్చివేతను వైసీపీ తమ ఖాతాలో వేసుకుంది. ఈ అసమ్మతితో పంచ పాండవు లోయుద్ధం మొదలయ్యింది అనే పరిస్థితి కనిపిస్తోంది. 33వేల భారీ మెజారిటీతో ఓడిపోయినా ఈ అసమ్మతి కుంపటి ఏంటో అర్థం కావటం లేదు అని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు

# వైసీపీలో సంతోషమేనా...

విజయవాడ, ఫిబ్రవరి 19, మొన్నటి ఎన్నికలలో గెలిచి చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారనిపిస్తుంది. ఓడి జగన్ ఆనందంగా ఉన్నారనిపిస్తోంది. ఎందుకంటే రాజకీయాలు తెలిసిన వారు ఎవరైనా ఏపీలో ప్రస్తుత పరిస్థితులు ఖజానాలో ఉన్న సొమ్ములు చూస్తే ఓడిపోయి జగన్ ఖుషీగా ఉన్నారని చెప్పకతప్పదు. అదే గెలిచి చంద్రబాబు ఆనందంగా ఎంత మాత్రం లేరని కూడా అంతే రీతిలో చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వాన్ని శాసించే పరిస్థితి ఉన్నా ఆ పరిస్థితి ఏపీలో ఏ పార్టీ నేతలకు లేదు. ఎవరి ఇబ్బందులు వారివి. పార్టీకి రాజకీయంగా ప్రయోజనం దక్కాలంటే బీజేపీతో కలసి నడవక తప్పని పరిస్థితి చంద్రబాబుది. అలాగే వైసీపీ అధినేత జగన్ పరిస్థితి కూడా దాదాపు అంతే. బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి జగన్ కు లేదు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా సరిపోవు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయల నిధుల అవసరమవుతుంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎలాగోలా అమలు చేయాలని చంద్రబాబు భావిస్తున్నా ఇది ప్రభుత్వానికి ఏడాదికి ఏడాది భారం పెరుగుతూనే ఉంటుంది. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఇరవై వేలు, తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి పదిహేను వేలు ప్రతి ఏటా ఇవ్వాల్సి ఉంటుంది. ఇది వేల కోట్ల రూపాయల్లోనే ఉంటుంది. ఇక మహిళల ఉచిత బస్సు ప్రయాణం కూడా నెలకు వందల కోట్ల మోపు కానుందిఅందుకే అర్హుల జాబితాల్లో కోతలు విధించే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీలయినంత ఆర్థిక భారం తగ్గించుకుంటే గాని సర్కార్ బండి ముందుకు నడవదు. మరోవైపు గుదిబండలా అమరావతి, పోలవరం నిర్మాణ పనులు ఉన్నాయి. ఈరెండు పనులు పూర్తి కావాలంటే వేల కోట్ల రూపాయల నిధులు అవసరమవుతాయి. ప్రపంచబ్యాంకు నుంచో కేంద్ర ప్రభుత్వం హామీతో కొంత నిధులు వచ్చినప్పటికీ పై మూడు పథకాల్లో అర్హుల జాబితా పెరిగిందంటే మాత్రం మరింత ఎక్కువగా భారం పడుతుంది. అందుకే ఈ మూడు పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపికలో భారీగా స్క్రూటినీ ఉంటుందంటున్నారు. ఇప్పటికే అనర్హులకు పింఛన్లు అందుతున్నాయని ఏరివేత ప్రతి నెల జరుగుతుంది.. పర్ సపోజ్ ఈ మూడు ఎలాగోలా అమలు చేశారనుకున్నా ఇక మిగిలిన హామీలు అమలు చేయడం ఇపట్లో సాధ్యమయ్యే పనికాదు. బీసీలకు యాభై ఏళ్లకే పింఛను, మహిళలకు నెలకు 2,500 రూపాయలు, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల భృతి వంటివి అమలు చేయాలంటే సాధ్యమయ్యే పనికాదన్నది ఆర్థిక విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ఎన్నికలకు ముందు ఒకవేళ ఏదో ఒక రీతిలో ఇచ్చే ప్రయత్నం చేసినా అది వికటిస్తుందే కానీ ఫలించదన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇలా మొత్తం మీద చంద్రబాబు గెలిచి ఆనందంగా లేకపోగా, జగన్ ఓడి పోయి సంతోషంగా ఉన్నారన్న ఒక పొలిటికల్ అనలిస్ట్ కామెంట్ కరెక్టేనని అనుకోవాల్సి ఉంటుంది

# హెల్మెట్.... మోత

విజయవాడ, ఫిబ్రవరి 19,విజయవాడ వాసులకు ముఖ్య గమనిక. మార్చి ఒకటి నుంచి రూల్స్ మారనున్నాయి. నిబంధనలు పాటించకపోతే మీ జేబుకు చిల్లు పడే అవకాశం ఉంది. మార్చి ఒకటి నుంచి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని విజయవాడ పోలీసులు నిర్ణయించారు. హెల్మెట్ ధరించకపోతే వేయి రూపాయలు జరిమానా విధించాలని నిర్ణయించారు. హెల్మెట్ వాడకంపై ఏపీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పటిష్టంగా అమలు చేయాలని విజయవాడ పోలీసులు నిర్ణయించారు. ప్రస్తుతం విజయవాడలో అధికారిక లెక్కల ప్రకారం వందకు 75 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తున్నారు. అయితే ఈ శాతాన్ని 75 నుంచి 95 శాతానికి పెంచాలని విజయవాడ పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు. 2025 మే ఆఖరి నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని పట్టుదలగా ఉన్నారు. ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించకపోతే భారీ జరిమానాలు విదించాలని నిర్ణయించారు.ప్రస్తుతం హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపేవారికి రూ.135 జరిమానా విధిస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. అయితే మార్చి ఒకటి నుంచి ఈ మొత్తాన్ని రూ.1000లకు పెంచారు. రాష్ట్రంలో జరుగుతున్న ద్విచక్రవాహనాల రోడ్డు ప్రమాదాలపై ఏపీ హైకోర్టు ఇటీవల విచారణ జరిపింది. ఇలాంటి ప్రమాదాల్లో ఎక్కువ మంది చనిపోతూ ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. అయితే హెల్మెట్ ధరించి ఉంటే ఎక్కువ శాతం మంది బతికి ఉండేవారని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో హెల్మెట్ వాడకం తప్పనిసరి చేయాలని పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ నేపథ్యంలో విజయవాడ పోలీసులు కూడా హెల్మె?ట్ ధారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నో హెల్మెట్, నో ఎంట్రీ విధానం కూడా తీసుకువచ్చారు. విజయవాడలోకి ప్రవేశించే మార్గాలైన ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వంతెన, అజిత్ సింగ్ నగర్ ప్రాంతాల్లో ఎంట్రీ పాయింట్ల వద్ద నిత్యం తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. హెల్మె?ట్ లేకుండా బండి నడిపేవారిని హెచ్చరిస్తూ హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారంలోనూ విజయవాడ పోలీసులు కొత్త పద్ధతులు పాటిస్తున్నారు.

# మలుపులు తిరుగుతున్న వంశీ కేసు

### బ్లాస్టింగ్ ఇస్తామన్న వైసీపీ
### వంశీ ఇంటికి వెళ్లిన సీసీటీవీ ఫుటేజ్ రిలీజ్



విజయవాడ, ఫిబ్రవరి 19, మంగళవారం సాయత్రం ఏడు గంటలకు బ్లాస్టింగ్ విషయాన్ని వెల్లడిస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం ఏడుగంటలకు ఓ పోస్టు పెట్టింది. వంశీ అరెస్టు లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ కుట్రలు చేసిందని సత్యవర్ధన్ కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్ ను బయట పెట్టారు. గన్నవరం కేసులో కట్టుకథలు, కల్పితాలు, తప్పుడు సాక్ష్యాలు, అక్రమ అరెస్టులు అని మండిపడింది. దానికి కోర్టు ముందు సత్యవర్ధన్ స్టేట్‌మెంటే అందుకు నిదర్శనమని తెలిపింది. చంద్రబాబు సర్కార్ కుట్రను సత్యవర్ధన్ ఫిబ్రవరి 10, 2025 నాటు సత్యవర్ధన్ ఇచ్చిన స్టేట్‌మెంటే సాక్ష్యమని తెలిపింది. ఘటన జరిగిన సమయంలో తాను అక్కడలేనన్న సత్యవర్ధన్ స్టేట్ మెంట్లో చెప్పారు. టీడీపీ నాయకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం ఈ కేసులో సాక్షిగా తన వద్ద సంతకం తీసుకున్నాడని సత్యవర్ధన్ తెలిపారు. ఇలా తాను కోర్టు ముందుకు వచ్చి స్టేట్ మెంట్ ఇవ్వడానికి తనను ఎవరూ బలవంతం పెట్టలేదని కూడా కోర్టులో సత్యవర్ధన్ వెల్లడించారని వైసీపీ తెలిపింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేయలేదు. ఆయన ఫిర్యాదుదారు అయిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి ..కేసును వెనక్కి తీసుకునేలా చేశారన్న కారణంతో అరెస్టు చేశారు. అయితే హఠాత్తుగా ఆయన పేరును గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో చేర్చి అరెస్టు చేశారని వైసీపీ అంటోంది. ఫిర్యాదుదారు సత్యవర్ధన్ తో బెదిరించి ఆ స్టేట్ మెంట్ ఇప్పించారని టీడీపీ ఆరోపిస్తోంది. ఇప్పటికే సత్యవర్ధన్ ను వంశీ తీసుకెళున్న దృశ్యాలను ఆ పార్టీ విడుదల చేసింది. సత్యవర్ధన్ కోర్టులో అలాంటి స్టేట్ మెంట్ ఇచ్చారని తెలిసిన తర్వాతనే ఈ వివాదం అంతా జరుగుతోంది.కొత్తగా ఇలా స్టేట్ మెంట్ ఇచ్చారని వైసీపీ బ్లాస్టింగ్ అని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.

కిడ్నాప్ సీసీటీవీ రిలీజ్

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నేతలతో పాటు జగన్ చేస్తున్న ఆరోపణల్ని టీడీపీ నేతుల ఖండించారు. ఫిర్యాదు దారు అయిన సత్యవర్ధన్ తో కేసును వెనక్కి తీసుకునేందుకు వంశీ కుట్రకు పాల్పడ్డారన్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి..డబ్బులు ఆశ చూపి కేసును విత్ డ్రా చేసుకునేలా చేశారన్నారు. దానికి సంబంధించి వంశీ అనుచరులు .. సత్యవర్ధన్ ను.. వంశీ ఇంటికి తీసుకెళ్తున్న సీసీ టీవీ దృశ్యాలను విడుదల చేశారు. విజయవాడ కోర్టులో సత్యవర్ధన్ కేసును ఉపసంహరించుకునేలా చేసేందుకు సత్యవర్ధన్ ను ముందుగా ఆయన అనుచరులు పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయనను తీసుకుని హైదరాబాద్ లోని మైహోమ్ భూజాలోని ఇంట్లోకి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను టీడీపీ నేతలు ప్రదర్శించారు. లిఫ్టులో సత్యవర్ధన్ ను వంశీ అనుచరులు తీసుకెళ్తున్న దృశ్యాలు ఉన్నాయి. కిడ్నాప్ చేసి తీసుకెళ్లి బెదిరిచి.. డబ్బులు ఆశ చూపి.. ఫిర్యాదును వెనక్కి తీసుకునేలా చేశారని టీడీపీ స్పష్టం చేశారు. పూర్తి ఆధారాలతోనే కేసులు నమోదు చేశారన్నారు. ఓ ఫిర్యాదుదారును .. ఓ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ప్రభావితం చేయడం తీవ్ర నేరం అవుతుంది. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లోకి దూసుకు వచ్చిన జర్నలిస్టుపై దాడి చేశారు. ఆ తర్వాత ఆయనను పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లారు. అది పెద్ద వివాదం అయింది. ఆయన ఫిర్యాదుదారుడును బెదిరించడానికో..తప్రలోభ పెట్టడానికో వెళ్లారన్న విమర్శలు వచ్చాయి. పోలీసులు కూడా ఈ అంసాన్ని సీరియస్ గా తీసుకున్నారు. అయితే తాను కేవలం క్షమాపణ చెప్పడానికి వెళ్లానని మోహన్ బాబు కోర్టులో వాదించారు ఇక్కడ ఫిర్యాదుదారుడ్ని వంశీ అనుచరులు నేరుగా ఆయన ఇంటికి బలవంతంగా తీసుకెళ్లడం.. తర్వాత అజ్ఞాతంలో ఉంచడం వంటివి చూస్తే వల్లభనేని వంశీ విషయంలో పక్కా ఆధారాలతో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో వల్లభనేని వంశీకి చెందిన ఆర్థిక పరమైన వ్యవహారాలను కూడా పోలీసులు వెలికి తీస్తున్నట్లుగా తెలుస్తోంది. పోలీసులపై నిందలు వేయడంతో పోలీసులు మరింత సీరియస్ గా ఈ కేసును విచారణ జరుపుతున్నట్లుగా చెబుతున్నారు.

# యనమలకు ఆల్ హ్యాపీస్ కు అడ్డంకులు



కాకినాడ, ఫిబ్రవరి 19, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడికి తుని నియోజకవర్గంలో పట్టు చిక్కడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. తిరుపతి కార్పొరేషన్ లో డిప్యూటీ మేయర్, పిడుగురాళ్ల వైస్ ఛైర్మన్ పదవిని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. కానీ తుని విషయానికి వచ్చేసరికి రామకృష్ణుడు ఎత్తులు పారడం లేదు. సుదీర్ఘకాలం తునిని టీడీపీ గెలుచుకుందనుకున్నా ఆనందం, తన కుమార్తె తుని ఎమ్మెల్యే అయిందన్న సంతోషం కన్నా ఈ వైస్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకోలేకపోతున్నాననే బాధ యనమలలో ఎక్కువగా కనిపిస్తుంది. తాజాగా ఈరోజు కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. సమయం మించిపోవడంతో నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఉదయం నుంచి తునిలో హైడ్రామా నడిచింది. టీడీపీకి చెందిన కౌన్సిలర్లు అందరూ కౌన్సిల్ హాలుకు చేరుకున్నా వైసీపీ కౌన్సిలర్లు మాత్రం హాజరు కాలేదు. వైసీపీ కౌన్సిలర్లందరూ... మాజీ మంత్రి దాడి శెట్టి రాజా తన పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఉన్నారు. ఆయన నుంచి బయటకు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. ఇప్పటి వరకూ మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగో సారి అయినా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నేడు కూడా వాయిదా పడటంతో తిరిగి ఈ ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారన్నది తెలియాల్సి ఉంది. తునిలో పట్టు పెంచుకుని పార్టీలో తన సత్తా చాటుదామనుకుంటున్న యనమల రామకృష్ణుడికి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా చుక్కలు చూపిస్తున్నారు. తన వర్గంలో ఉన్న కౌన్సిలర్లు ఎటూ వెళ్లకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కోడిపిల్లలకు తల్లి కాపలా కాచుకుంటున్నట్లు కాపాడుకుంటున్నారు. దీంతో యనమలకు తుని మున్సిపాలిటీలో ఊపిరి సలపడం లేదు. అప్పటికీ పది మంది కౌన్సిలర్లు వైసీపీ నుంచి వెళ్లిపోయారు. అయితే మిగిలిన వారు వెళ్లకుండా తన పట్టును కాపాడుకుంటున్నారు. దీంతో అధికారాన్ని ఉపయోగించుకుని ఎన్నో ప్రయోగాలు చేస్తున్నా ఫలవంతం కావడం లేదు. తుని మున్సిపల్ ఛైర్మన్ పదవిని చేజిక్కించుకున్న తర్వాత పార్టీ హైకమాండ్ తన వైపు చూస్తుందని యనమల రామకృష్ణుడు భావించారు. ఇప్పటికే యనమల రామకృష్ణుడుకు పార్టీ అధినాయకత్వానికి మధ్య గ్యాప్ బాగా పెరిగింది. యనమల కుటుంబంలో అనేక మందికి టిక్కెట్లు ఇచ్చినప్పటికీ తనకు ఇంకా మంత్రి పదవి కావాలని పట్టుబట్టడం ఏంటన్నది పార్టీ అధినాయతక్వం ప్రశ్నిస్తున్నది. అదే సమయంలో తాను సీనియర్ గా పార్టీకి ఎంతో సేవలు చేశానని, కష్ట సమయంలో వెన్నుదన్నుగా ఉన్నానని, అలాంటి తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమేంటన్నది యనమల రామకృష్ణుడి సూటి ప్రశ్న గా ఉంది. యనమల బీసీలకు అనుకూలంగా, కాకినాడ పోర్టుపై చేసిన కామెంట్స్ కూడా అధినాయకత్వానికి ఇబ్బందికరంగా మారాయి. దీంతో ఆయనను దూరం పెట్టినట్లే కనిపిస్తుంది. ని పట్టణంలో గతంలో టీడీపీ మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని మూడుసార్లు సొంతం చేసుకుంది. వైసీపీ, కాంగ్రెస్ ఒక్కోసారి తుని మున్సిపాలిటీ సొంతం చేసుకున్నాయి. అయితే ఈసారి వైస్ ఛైర్మన్ ఎన్నిక ద్వారా తన బలాన్ని చూపించుకునేందుకు ఇటు యనమల, అటు దాడిశెట్టి రాజా ఎవరి ఎత్తుల్లో వారున్నారు. వైస్ ఛైర్మన్ గెలిస్తే..మార్చిలో ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి ఆ సీటును కూడా తమ ఖాతాలో వేసుకోవాలని పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎవరికి వారు తగ్గకపోవడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది.వైస్ ఛైర్మన్ ఎన్నిక రోజు టీడీపీలో చేరిన కౌన్సిలర్లు వస్తున్నారు కానీ..వైసీపీ కౌన్సిలర్లు రావడం లేదు. పైగా ఛలో తుని అని పిలుపునిచ్చి వైసీపీ పొలిటికల్ హీట్ క్రియేట్ చేస్తోంది. అయితే అధికారంలో ఉండి కూడా వైసీపీపై అప్పర్ హ్యాండ్ సాధించడంలో యనమల వెనుకబడిపోతున్నారట. దాడిశెట్టి రాజా వ్యూహానికి తగ్గట్లుగా టీడీపీ నేతల కౌంటర్ యాక్షన్ ప్లాన్ ఉండటం లేదన్న మాట సైకిల్ పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తోంది.నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడటం చర్చనీయాంశం అవుతోంది. హైడ్రామా మధ్య పెండింగ్‌లో పడుతూ వస్తోంది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా తన కౌన్సిలర్లు చేజారిపోకుండా కాపాడుకోవడంలో సక్సెస్ అవుతున్నారు. ఆయన క్యాంప్ నుంచి కౌన్సిలర్లను బయటకు రప్పించేందుకు యనమల చేస్తున్న ప్రయతాలు ఫలించడం లేదట.ఇప్పటివరకు మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగోసారైనా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నాలుగోసారి కూడా వాయిదా పడింది. మరి ఐదోసారి అయినా వైస్ ఛైర్మన్ పీఠంపై ఏదో ఒకటి తేలుతుందా..లేక వాయిదాల ఎపిసోడ్ కంటిన్యూ అవుతుందా అనేది వేచి చూడాలి.పొలిట్ బ్యూరో లో కూడా కొత్త వారికి అవకాశం అంటే యువతరానికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో హైకమాండ్ ఉంది. ఈ నేపథ్యంలోనే యనమల రామకృష్ణుడు తుని మున్సిపాలిటీపై జెండా ఎగురేసి కాలరు పైకెగరేద్దామనుకున్నారు. కానీ అది వీలు కావడం లేదు.

# మళ్లీ ఉగాదికి మారిందా...

గుంటూరు, ఫిబ్రవరి 19, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంకా జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవ్వడం లేదు. తొలుత సంక్రాంతి తర్వాత జిల్లా పర్యటనలు చేస్తానన్న జగన్ తర్వాత దానిని వాయిదా వేశారు. ఇప్పుడు ఉగాది తర్వాత నుంచి జగన్ పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉగాది తర్వాత జగన్ పర్యటనలు ఉంటాయన్న గ్యారంటీ అయితే లేదు. ఎందుకంటే దీనిపై అధికారిక పర్యటన ఇంత వరకూ వెలువడలేదు. అంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది తర్వాతనే ఆయన జనంలోకి వెళ్లాలని భావిస్తున్నారా? లేక మరికొంత కాలం వెయిట్ చేస్తారా? అన్న క్లారిటీ పార్టీ నేతలకే లేదు. ఎందుకంటే పదిహేను రోజులకొకసారి తాడేపల్లికి వస్తున్న జగన్ జిల్లా నేతలతో పార్టీ కార్యాలయంలోనే సమావేశాలవుతున్నారు. సమావేశాల్లో మాత్రం ఈసారి మనదే అధికారమంటూ గట్టిగానే భరోసా ఇస్తున్నారు. హామీలు అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వం ఉన్న కొద్దో గొప్పో ప్రజల్లో ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునే ప్రయత్నం మాత్రం జగన్ చేయడం లేదు. మీడియా సమావేశాలతో కాలక్షేపం చేస్తున్నారు. మరొకవైపు పార్టీ నేతలు వరస బెట్టి వెళ్లిపోతున్నారు. కూటమి పార్టీల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల కార్యకర్తలు, నేతల మధ్య విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ పర్యటన ఎంత త్వరగా ఉంటే అంత మేలు జరుగుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. జగన్ సభలకు, రోడ్ షోలకు భారీగా జనం వస్తారని తెలుసు. దానిని చూసైనా నేతలు పార్టీని విడిచి వెళ్లకుండా ఆగే అవకాశముందని సీనియర్ నేతలు చెబుతున్నారు.నిదానమే ప్రధానం అనే సామెత రహదారిపై వాహనాలకు సరిపోతుంది తప్పించి రాజకీయాల్లో అది వర్తించదు. ఎందుకంటే ఎప్పటికప్పుడు అధికార పార్టీని ఇరుకున పెడుతూ ప్రజలకు తాము అండగా ఉన్నామన్న సంకేతాలను బలంగా పంపించిన నాడే జనం నమ్ముతారు. పార్టీ వైపు నిలబడతారు. హామీలు అమలయిన తర్వాత జగన్ జిల్లాల పర్యటనలు చేసినా పెద్దగా ఫలితం ఉండదు. ముందుగానే పర్యటనలు చేసి హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం జగన్ దెబ్బకు దిగి వచ్చిందనైనా కొంత మంది ప్రజలు నమ్మే అవకాశముంది. గత ఎన్నికల్లో పూర్తిగా బలహీనపడి తక్కువ స్థానాలు వచ్చినజిల్లాలకు వెళ్లి అక్కడి నుంచి యాత్రలను ప్రారంభిస్తేనే పార్టీ నిలబడుతుంది. కానీ జగన్ కు మాత్రం ఆ ఆలోచన లేనట్లుంది. లండన్ పర్యటనతో సంక్రాంతి తర్వాత చేస్తానని చెప్పిన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

# వెల్లుల్లితో పాటు సహజసిద్ధమైన వీటితో హై బీపీకి చెక్!




అధిక రక్తపోటు.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హైబీపీ ఒక సాధారణమైన ఆరోగ్య సమస్యగా అత్యంత ప్రమాదకర స్థాయిలో విస్తరిస్తూ ఉంది. ఏ ఇంట్లో చూసినా బీపీ పేషెంట్ ఒక్కరైనా ఉంటున్న పరిస్థితి ఉంది. బీపీకి చికిత్స తీసుకోకపోతే అది తీవ్రమైన సమస్యగా మారుతుంది .ఈ ఐదు మూలికలు అధిక రక్తపోటును సహజసిద్ధంగా తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. తులసి తులసిలో బీపీని తగ్గించే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఒత్తిడిని తగ్గించడానికి రక్తపోటును నివారించడానికి సహాయపడతాయి. రక్తనాళాలలో రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి తులసి టీ తాగడం లేదా తులసి ఆకులను నమలడం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ చర్య మన బీపీని తగ్గిస్తుంది. అతనితో రెండో పెళ్లికి సమంత గ్రీన్ సిగ్నల్..జీవితాంతం నా చెయ్యి పట్టుకొనే.. వెల్లుల్లి వెల్లుల్లి కూడా హైబీపీని తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ని తగ్గించి రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి రక్త పోటు స్థాయిలను వెల్లుల్లి నియంత్రిస్తుంది. ఉసిరి ఉసిరిలో మన శరీరానికి, చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఉసిరిలోని విటమిన్ సి గుండె కండరాలను బలోపేతం చేయడం ద్వారా రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్త పోటును తగ్గించడంలో ఉసిరి ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్క దాల్చిన చెక్కలో రక్తనాళాల పనితీరును మెరుగుపరిచే ఎన్నో సమ్మేళనాలు ఉంటాయి. ఇది సిస్టోలిక్, డయస్టోలిక్ రక్తపోటు రెండింటిని తగ్గించడంలో ఎంతగానో సహాయపడుతుంది డయాబెటిస్ ఉన్నవారికి కూడా దాల్చిన చెక్క చాలా బాగా పనిచేస్తుంది. అశ్వగంధ అశ్వగంధలో కూడా అధిక రక్తపోటును తగ్గించే గుణాలు ఉన్నాయి. అశ్వగంధ ఒత్తిడిని తగ్గించడానికి దోహదం చేస్తుంది. ఇది శరీరాన్ని మనసును ప్రశాంతంగా ఉంచడంలో రక్తపోటును నార్మల్ కు తీసుకురావడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

# చక్కెర లేకుండా కాఫీ తాగుతున్నారా? ముందు ఇవి తెలుసుకోండి మీకే మంచిది!



కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు అధికంగా వినియోగించే పానియం. ఉదయం లేవగానే కాఫీ తాగితే శక్తిని ఇచ్చే ఆహ్లాదకరమైన అనుభూతి కలుగుతుంది. అయితే, చాలా మంది తమ కాఫీలో ఎక్కువ చక్కెరను కలుపుతూ తాగుతుంటారు. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అయితే, కాఫీని చక్కెర లేకుండా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అధిక బరువు సమస్య తగ్గుతుంది చక్కెర అనేది అధిక కేలరీలతో కూడిన పదార్థం. దానిని అధికంగా తీసుకోవడం వల్ల శరీర బరువు పెరిగే అవకాశం ఉంటుంది. చక్కెర లేకుండా కాఫీ తాగడం వలన అదనపు కేలరీలు తగ్గిపోతాయి. ప్రత్యేకంగా బరువు తగ్గాలని అనుకునే వారు బ్లాక్ కాఫీ లేదా పాలు తక్కువగా కలిపిన కాఫీ తాగడం మంచిది. చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. చక్కెర లేకుండా కాఫీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వలన ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడి, మధుమేహం వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ' గుండె ఆరోగ్యం మెరుగవుతుంది చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. అధిక చక్కెర వాడకం వల్ల కొవ్వు పేరుకుపోయి రక్తనాళాలు కఠినపడే ప్రమాదం ఉంది. కాఫీని చక్కెర లేకుండా తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది, అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా, అధిక చక్కెర తీసుకోవడం వల్ల క్యాండిడా వంటి బాక్టీరియా పెరిగి, జీర్ణకోశ సమస్యలకు దారి తీస్తుంది. అయితే, చక్కెర లేకుండా కాఫీ తాగితే ఈ సమస్యలు తగ్గుతాయి. మెదడు చురుకుగా మారుతుంది కాఫీ లోని క్యాఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. అయితే, చక్కెర కలిపి తాగితే క్యాఫిన్ ప్రభావం కొంత మేరకు తగ్గిపోతుంది. కాబట్టి, చక్కెర లేకుండా కాఫీ తాగితే మెదడు చురుకుగా మారుతుంది, ఏకాగ్రత పెరుగుతుంది. చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల చర్మంలో మొటిమలు, ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, చక్కెర లేకుండా కాఫీ తాగితే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది అధిక చక్కెర తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగి, మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. దీని వలన గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కానీ, చక్కెర లేకుండా కాఫీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు సరిగ్గా ఉంటాయి. చక్కెర కలిపిన కాఫీ తాగినప్పుడు అసలు కాఫీ రుచి పూర్తిగా అనుభూతి కావడం కష్టమే. కానీ, బ్లాక్ కాఫీ లేదా చక్కెర లేకుండా తీసుకునే కాఫీ ద్వారా అసలు కాఫీ రుచిని ఆస్వాదించవచ్చు.

# ప్రోటీన్ లోపం ఉందని తెలుసుకోవటం ఎలా? లక్షణాలు ఏంటి?



మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే మనం తీసుకునే ఆహారం సమతుల్య ఆహారమై ఉండాలి. ముఖ్యంగా మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరానికి కావలసిన ప్రోటీన్ సరైన మొత్తంలో ఉండాలి. ప్రోటీన్ లోపం ఉంటే మనం అనేక అనారోగ్య సమస్యలతో బాధపడవలసి వస్తుంది. మన శరీరంలో ప్రోటీన్, విటమిన్లు, మినరల్స్ తదితరాలు లేకపోవడం వల్ల మన శరీరం వ్యాధులకు గురవుతుంది. ప్రోటీన్ లోపంతో అనారోగ్యం సహజంగా మనం తీసుకునే ఆహారం మన శరీరానికి కావలసిన పోషకాలను ఇవ్వాలి. కానీ మనం తీసుకునే అనారోగ్యకరమైన ఆహారాలు శరీరానికి కావలసిన పోషకాలను ఇవ్వకపోగా ప్రోటీన్ లోపానికి కూడా కారణంగా మారుతాయి. ప్రస్తుత సమాజంలో చాలామంది ప్రోటీన్ లోపంతో బాధపడుతున్నారు. ప్రోటీన్ లోపంతో బాధపడేవారు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ప్రోటీన్ లోపంతో బాధపడే వారిలో కనిపించే లక్షణాలు ఏమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. . ప్రోటీన్ లోపం ఉంటె కనిపించే అనారోగ్య లక్షణాలు ప్రోటీన్ లోపంతో బాధపడే వారికి రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. తరచూ ఇన్ఫెక్షన్స్ భారిన పడతారు. కొంతమంది చర్మ సమస్యలతో పాటు జుట్టు రాలే సమస్యలు కూడా ఎదుర్కొంటారు. కొన్నిసార్లు శరీరంలో ప్రోటీన్ లోపం ఉన్నప్పటికీ పెద్దగా లక్షణాలు కనిపించవు. ప్రోటీన్ లోపం ఉన్నవారికి రోగనిరోధక శక్తి తగ్గడం మాత్రమే కాదు అకస్మాత్తుగా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఏదైనా పని చేసిన వెంటనే అలసిపోతారు. ప్రోటీన్ లోపంతో కండరాల బలహీనత కడుపుబ్బరం, శరీరం శక్తిని కోల్పోవడం వంటి లక్షణాలు ప్రోటీన్ లోపంతోనే వస్తాయి. ఇక రోగనిరోధక శక్తి తగ్గిన వారికి ఏవైనా అనారోగ్యం కలిగితే త్వరగా కోలుకోరు. ప్రోటీన్ లోపం వల్ల చాలామందిలో కండరాల బలహీనత వస్తుంది. కండరాల బలహీనతతో ఏ పని చేయలేరు. కండరాలు బలహీనంగా మారితే శరీర ఆకృతిని కూడా కోల్పోతారు. కాబట్టి ప్రోటీన్ లోపం లేకుండా చూసుకోవాలి. ప్రోటీన్ లోపిస్తే ఈ సమస్యలు కూడా శరీరంలో ప్రోటీన్లు లోపిస్తే జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. కొందరికి ఎక్కువగా తెల్ల జుట్టు వస్తుంది. జుట్టు నిర్జీవంగా మారి బాధ కలిగిస్తుంది. ఇక ఈ సమస్యతో బాధపడేవారు మంచి ప్రోటీన్ రిచ్ ఫుడ్ తీసుకోవాలి. ఇక మానసికంగా కూడా ప్రోటీన్ లోపంతో ఇబ్బందులు వస్తాయి. ప్రోటీన్ లోపం ఉన్న వారిలో కొందరు బరువు తగ్గిపోతారు. బరువు తగ్గుతున్నప్పుడు ప్రోటీన్ టెస్ట్ చేయించుకోవాలి. కొంతమందికి గోర్ల సమస్యలు వస్తాయి. ఇటువంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యుల్ని సంప్రదించి ప్రోటీన్ లోపం నివారించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలి.

# మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీసే డెంజర్ అలవాట్లు.. ఇలాగే చేస్తుంటే బకెట్ తన్నేస్తారు జాగ్రత్త!

మెదడు మన శరీరంలోని అత్యంత కీలకమైన అవయవం. మన ఆలోచనలు, భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి, నిర్ణయాలు వంటివన్నీ మన మెదడు నియంత్రణలోనే ఉంటాయి. అయితే, కొన్ని దినచర్యలు, అలవాట్లు మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. మెదడు శక్తిని తగ్గించటమే కాకుండా, దీర్ఘకాలికంగా అల్జీమర్స్, డిమెన్షియా వంటి సమస్యలకు దారి తీస్తాయి. చైతన్యంగా కాకుండా అలవాట్ల ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకుని, వాటిని తగ్గించడం మంచిది. నిద్రలేమి: చాలామందికి తగినంత నిద్ర ఉండదు. నిద్రలేమి మెదడు పనితీరును తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సమస్య పరిష్కార నైపుణ్యాలను దెబ్బతీస్తుంది. ప్రతిరోజు కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా అవసరం. అంతే కాకుండా సరైన ఆహారం తీసుకోకపోవడం కూడా మెదడుకు హాని కలిగిస్తుంది. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాలు ఎక్కువగా తినడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు మెదడుకు చాలా మంచివి. వ్యాయామం లేకపోవడం: శారీరక శ్రమ లేకపోవడం వల్ల మెదడుకు రక్త ప్రసరణ సరిగా జరగదు. ఇది మెదడు కణాల పెరుగుదలను తగ్గిస్తుంది. ప్రతిరోజు కనీసం 30 నిమిషాల వ్యాయామం మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీర్ఘకాలిక ఒత్తిడి మెదడు కణాలను దెబ్బతీస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని తగ్గిస్తుంది. ఆందోళన, నిరాశకు దారితీస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, యోగా, వ్యాయామం వంటివి చేయాలి. తగినంత నీరు త్రాగకపోవడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. నీరు మెదడు కణాల ఆరోగ్యానికి చాలా అవసరం. ప్రతిరోజు కనీసం 8 గ్లాసుల నీరు త్రాగాలి. ధూమపానం, మద్యపానం: ధూమపానం, మద్యపానం మెదడు కణాలను నాశనం చేస్తాయి. ఇవి జ్ఞాపకశక్తిని తగ్గించడమే కాకుండా అనేక మానసిక సమస్యలకు దారితీస్తాయి. ఒంటరిగా ఉండటం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి ఉండటం వల్ల మెదడు చురుకుగా ఉంటుంది. ఎక్కువ సమయం స్క్రీన్ చూడటం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇది కంటి సమస్యలను కలిగిస్తుంది. అంతేకాకుండా మెదడు పనితీరును కూడా తగ్గిస్తుంది. సామాన్యంగా మనం అలవాటుగా చేసుకున్న కొన్ని విషయాలు మన మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీయవచ్చు. ఇవి తెలుసుకుని, మార్చుకోవడం ద్వారా మెదడును సురక్షితంగా, చురుకుగా ఉంచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవితానికి మెదడు ఆరోగ్యం చాలా అవసరం. ఈ అలవాట్లను మార్చుకోవడం ద్వారా మీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మెదడును చురుకుగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.




# వంటింట్లో తిష్ట వేసిన డేంజర్ పదార్థం.. ఏటా 19 లక్షమంది మృతి!

ఉప్పులేని ఆహారం రుచించదు. ఇది లేనిదే.. చాలా మంది తినడానికి ఇష్టపడరు. ఆరోగ్యకమైన ఆహారాల పేరుతో మన వంటగదిలో లభించే వాటిల్లో ఉప్పు ఒకటి. వంటింట్లో నిత్యం వాడే ఈ పదార్థం మీ ఆరోగ్యాన్ని ఎంతలా హాని చేస్తుందో ప్రపంచ ఆరోగ్య సంస్థ ( చిఊూ ) వెల్లడించింది. అధిక ఉప్పు తీసుకోవడం వల్ల ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 19 లక్షల మంది మరణిస్తున్నారని తెలిపింది. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక ఆరోగ్య నిపుణులు పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ, చాలా మంది సిఫార్సు చేసిన దానికంటే రెట్టింపు సోడియంను తీసుకుంటున్నారు. అధిక ఉప్పు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్‌లు వస్తాయి. ఇవి అకాల మరణానికి ప్రధాన కారణాలు. దీనికి ప్రతిస్పందనగా, ప్రజలు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా పొటాషియం కలిగిన ఉప్పుకు మారాలని చిఊూ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అధిక ఉప్పు ఎందుకు ప్రమాదకరం? నరాల పనితీరుకు, శరీరంలో ద్రవాల సమతుల్యతకు ఉప్పు చాలా అవసరం. అయితే, అధికంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్‌లకు దారితీస్తుంది. ఆరోగ్య నిపుణుల సిఫార్సు చేసిన దాని ప్రకారం రోజువారీగా 2 గ్రాముల కంటే ఎక్కువ తీసుకోకూడదు. కానీ చాలా మంది రోజుకు 4.3 గ్రాముల కంటే ఎక్కువ తీసుకుంటున్నారు. 2013లో, చిఊూ సభ్య దేశాలు 2025 నాటికి జనాభాలో ఉప్పు వినియోగాన్ని 30% తగ్గించాలని ప్రతిజ్ఞ చేశాయి. అయితే ఆస్ట్రేలియాతో సహా చాలా దేశాలు ఈ లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. ఇప్పుడు ఈ లక్ష్యాన్ని 2030కి మార్చారు. పతి ముగ్గురిలో ఒకరు అధిక రక్తపోటు. ఆస్ట్రేలియాలో, గుండె సంబంధిత వ్యాధులను నివారించడానికి పౌరులు ఉప్పు తీసుకోవడం తగ్గించాలని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు కోరుతున్నాయి. ఆస్ట్రేలియాలోని ప్రతి ముగ్గురిలో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. దీనివల్ల గుండె జబ్బులు, స్ట్రోక్, కిడ్నీ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ఔఎఊ నివేదిక ప్రకారం, ఆస్ట్రేలియాలో ఆహారం ద్వారా తీసుకునే సోడియంలో దాదాపు 80% ప్రాసెస్ చేసిన ఆహారాల ద్వారానే వస్తుంది. కాబట్టి ఆహార పరిశ్రమలో సోడియం తగ్గింపు అనేది ఒక ముఖ్యమైన వ్యూహంగా మారింది. ఖనీలివతీవట ఃఎ ంజీనివ జీ ఖనీశ్రీశ్రీ ఉప్పుకు ప్రత్యామ్నాయం ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం పొటాషియం కలిగిన ఉప్పుకు మారాలని సిఫార్సు చేసింది. ఇది కొంత సోడియం క్లోరైడ్‌ను పొటాషియం క్లోరైడ్‌తో భర్తీ చేస్తారు. ఈ మార్పు రక్తపోటును తగ్గించడానికి, గుండె జబ్బులు, స్ట్రోక్, అకాల మరణాలను



పోషిస్తుంది. రోజుకు 3.5 ... సిఫార్సు చేస్తుంది. ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి: అమెరికా, భారతదేశం వంటి దేశాలలో, ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి, ప్యాక్ చేసిన స్నాక్స్ అధిక సోడియం తీసుకోవడానికి దోహదం చేస్తాయి. ఇది ప్రపంచ ఆరోగ్య సంక్షోభంగా మారింది. కనుక ఆహార తయారీదారులు కూడా పొటాషియం కలిగిన ఉప్పుకు మారాలని చిఊూ సిఫార్సు చేస్తుంది. పొటాషియ కలిగిన ఉప్పు సాధారణ ఉప్పులాగే రుచిని, పనితీరును అందిస్తుంది. కానీ దీనిలో సోడియం తక్కువగా ఉంటుంది.




# తమిళ యంగ్ హీరోతో మైత్రీ మూవీ మేకర్స్



మంచి అభిరుచి గల నిర్మాణ సంస్థగా మైత్రీ మూవీ మేకర్స్ పేరు పొందింది. శ్రీమంతుడు సినిమాతో తమ జర్నీని మొదలుపెట్టిన నిర్మాతలు అతి తక్కువ కాలంలోనే మంచి నిర్మాతలుగా పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో ఉన్న పెద్ద నిర్మాణ సంస్థల్లో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ కూడా ఒకటి. ఆ బ్యానర్ నుంచి సినిమా వస్తుందంటే అందరి దృష్టి దానిపైనే ఉంటుంది. దాదాపు తెలుగులోని స్టార్ హీరోలందరితో సినిమాలు చేసిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ రీసెంట్ గా పుష్ప2 తో నెక్స్ట్ లెవెల్ హిట్ ను అందుకున్న విషయం తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద పుష్ప2 చేసిన హడావిడి, హంగామా అంతా ఇంతా కాదు. ఈ సినిమా తర్వాత మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ స్థాయి మరికొంచెం పెరిగిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఓ వైపు సినిమాలను నిర్మిస్తూనే మరోవైపు డిస్ట్రిబ్యూషన్ లో కూడా మైత్రీ సంస్థ దూసుకెళ్తుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళంలో, హిందీలో కూడా తమ సంస్థను వ్యాపింపచేస్తున్నారు మైత్రీ నిర్మాతలు నవీన్, రవి శంకర్. ఇప్పటికే తమిళంలో అజిత్ తో గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా తీస్తున్న మైత్రీ, హిందీలో సన్నీ డియోల్ తో జాత్ ను నిర్మిస్తుంది. ఆల్రెడీ అజిత్ మూవీతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన మైత్రీ సంస్థ ఇప్పుడు తమిళంలో ఓ యంగ్ హీరోతో సినిమా చేయనుంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా ఓ సినిమాను చేస్తున్నట్టు మైత్రీ నిర్మాతల్లో ఒకరైన రవి శంకర్ అనౌన్స్ చేశారు. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన 20 రోజుల షూటింగ్ కూడా పూర్తైందట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ తో పాటూ టైటిల్ ను రివీల్ చేయనున్నామని, ప్రదీప్ తో చేయబోయే కథ ఎంతో అద్భుతంగా ఉంటుందని నిర్మాత రవి తెలిపారు. ఇది కాకుండా మైత్రీ బ్యానర్ లో ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి. ప్రభాస్- హను రాఘవపూడి సినిమాతో పాటూ, హరీష్ శంకర్- పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్‌సింగ్ కూడా ఇదే బ్యానర్ లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే.

# బ్లాస్ట్ అయిన ఎస్.కె 23..ఎలివేషన్ ఓ రేంజ్ లో!

కోలీవుడ్ స్టార్ శివ కార్తికేయన్ ఇటీవలే 'అమరన్' తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్ లో భారీ వసూళు సాధించిన తొలి చిత్రమిది. తమిళ్ తో పాటు తెలుగులోనూ మంచి వసూళ్లను సాధించింది. ప్రస్తుతం శివకార్తికేయన్ 23వ చిత్రం క్రియేటివ్ డైరెక్టర్ మురగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఆన్ సెట్స్ లో ఉందీ చిత్రం. ఈసినిమాకి మురగదాస్ ఎలాంటి టైటిల్ పెడతాడని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమా ఈ నేపథ్యంలో వాళ్ల అంచనాలు సంచలనాలు అయ్యేలా 'మదరాసి' అనే క్రేజీ టైటిల్ ని ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. గ్లింప్స్ లో పవర్ ఫుల్ యాక్షన్ ఎపిసోడ్ తో నింపేసారు. కార్ చేజింగ్ సన్నివేశాలు...బ్లాస్టింగ్స్ సీన్స్ తో గ్లింప్స్ అదిరిపోయింది. బాంబుల మోతలు, తుపాకీ గుళ్ల వర్షంతో ఎస్ ..కె 23 హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్ టైనర్ అని తెలుస్తుంది. శివ కార్తికేయన్ ఎలివేషన్ ఓ రేంజ్ లో ఉంది. గజినీ'లో సూర్య తరహాలోనే శివ కార్తికేయన్ రోల్ ని డిజైన్ చేసినట్లు కనిపిస్తుంది. డార్క్ సన్నివేశం ఆకట్టుకుంటుంది. అనిరుద్ బీజీఎమ్ తో మరోసారి హైలైట్ అవుతుంది. ప్రస్తుతం గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది.



ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి. భారీ యాక్షన్ సన్నివేశాలు ఉండటంతో విజువల్ ఎఫెక్ట్స్ ప్రాధాన్యత కనిపిస్తుంది. పాన్ ఇండియాలో ఈ చిత్రం వేసవిలో రిలీజ్ అవుతుంది. శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్ పై సుందర్ రాజా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో పాటు, మురగదాస్ బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ హీరోగా 'సికిందర్' చిత్రాన్ని కూడా తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ కూడా ముగింపు దశకు చేరుకుంది.

# మాస్ కా దాస్ కి జోడీగా బుల్లెట్ బేబీ!



ముంబై బ్యూటీ కృతి శెట్టి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతందనుకున్నారంతా. కానీ అమ్మడి కెరీర్ అలా సాగలేదు. 'ఉప్పెన'తో అలరించినా? అటుపై నటించిన సినిమాలు వైఫల్యాలు బాట పట్టడంతో అవకాశాలు తగ్గాయి. దీంతో కోలీవుడ్, మాలీవుడ్ బాట పట్టింది. అక్కడ మాత్రం కాస్త బిజీగానే ఉంది. కోలీవుడ్ లో ఎక్కువగా సినిమాలు చేస్తుంది. అలాగని టాలీవుడ్ కి పూర్తిగా దూరం కాలేదు. అడపా దడపా తెలుగు సినిమాలు చేస్తోంది. . కానీ ఆ సినిమా ఫలితం కూడా నిరాశ పరిచింది. ఆ తర్వాత మళ్లీ టాలీవుడ్ లో సినిమా చేయలేదు. ఈ నేపథ్యంలో అమ్మడికి మరోసారి కంబ్యాక్ అయ్యే ఛాన్స్ వచ్చింది. యంగ్ హీరో విశ్వక్ సేన్ హీరోగా సితార ఎంటర్ టైన్ మెంట్స్ ఓ సినిమాకి సన్నాహాలు చేస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిశెట్టిని ఎంపిక చేసినట్లు సమాచారం. వరుస ఫ్లాప్ లున్నా కృతికి ఇలా అవకాశం రావడం అన్నది అదృష్టమనే చెప్పాలి. అయితే కృతి మంచి పెర్ఫార్మర్. అందం, అభినయం గల నాయిక. తనలో ఆ లక్షణాలతోనే టాలీవుడ్ లో ఇంకా అవకాశాలు అందుకో గల్గుతుంది. అయితే ఈసారి సక్సస్ అన్నది అత్యంత కీలకం. ఫ్లాప్ లు కొనసాగిస్తే ఇకపై అవకాశాలు కష్టం. ఇప్పటికే నాయికల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఆ పోటీని తట్టుకుని నిలబడటం చిన్న విషయం కాదు. అయితే విశ్వక్ సేన్ సినిమాలు రిలీజ్ సమయంలో నెగిటివ్ గా మారుతున్నాడు. ఆ ప్రభావం సినిమాల పైనా పడుతుంది. ఇటీవల రిలీజ్ అయిన 'లైలా' కంటెంట్ తో ఫెయిలైంది. అంతకు ముందే సినిమాని బోయ్ కాట్ చేయాలన్నది ట్రెండింగ్ లో నిలిచింది. క్షమాపణలు చెప్పినా పనవ్వలేదు. ఈ నేపథ్యంలో తదుపరి సినిమాల విషయంలో విశ్వక్ సేన్ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం అంతే ఉంది.

# ఉస్తాద్ భగత్ సింగ్.. పవన్ రియల్ సీన్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా థెరి రీమేక్ అనగానే ఫ్యాన్స్ లో కొంత అసంతృప్తి స్టార్ట్ అయ్యింది. కానీ దర్శకుడు హరీష్ మాత్రం మీరు ఊహించని విధంగానే సినిమా మంచి కంటెంట్ తో ఉంటుందని ఎప్పటికప్పుడు ఎలివేషన్స్ అయితే ఇస్తున్నాడు. రీమేక్ లో మంచి అనుభవం ఉన్నప్పటికీ ఫ్యాన్స్ లో టెన్షన్ అయితే తగ్గడం లేదు. అసలే ఇటీవల హిందీ రీమేక్ రెయిడ్ ను మిస్టర్ బచ్చన్ గా తీసి డిజాస్టర్ అందుకున్నాడు. భగత్ సింగ్ ఎలా ఉంటుంది అనేది, అప్డేట్స్ వచ్చే వరకు చెప్పలేని పరిస్థితి. పవన్ సినిమాల్లో ఈ సినిమా కంటే ఎక్కువగా ఓజి సినిమాకే బజ్ ఎక్కువగా ఉంది. మరోవైపు హరిహర వీరమల్లు భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నప్పటికీ, ప్రమోషన్ లోపంతో కావాల్సినంత హైప్ తీసుకురాలేకపోతోంది. ఈ మూడు చిత్రాల్లో హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ప్రాజెక్ట్ ప్రాధాన్యత పరంగా చివరిలో ఉన్నా, హరీష్ మాత్రం దీని మీద ప్రత్యేక దృష్టి



పెట్టాడు. ఈ సినిమా హరీష్ శంకర్‌కు ఎంతో ముఖ్యమైనది. మిస్టర్ బచ్చన్ సినిమా ఫలితంతో కొంత నిరాశ చెందిన హరీష్, మళ్లీ తానేంటో నిరూపించుకునే అవకాశంగా ఈ సినిమాను చూస్తున్నాడు. కొంతవరకు పవన్ అభిమానుల్లో హరీష్ శంకర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. గబ్బర్ సింగ్ సినిమాతో మెగా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్న హరీష్, ఈసారి మరింత స్టైలిష్‌గా పవన్‌ని చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇటీవల జరిగిన రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో హరీష్ శంకర్ ఆసక్తికరమైన లీక్ ఇచ్చాడు. ఎన్నికల సమయంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు, పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో కూర్చున్న స్టిల్ ఇప్పటికి కూడా బెస్ట్ మూమెంట్. ఆయన వెనుక వేలాదిగా అభిమానులు బైకులు, కార్లలో ఫాలో అవుతున్న వీడియో అప్పట్లో వైరల్ అయింది. ఇప్పుడు ఇదే సీన్‌ను ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా హరీష్ రీ-క్రియేట్ చేస్తున్నట్టు వెల్లడించాడు. అలాంటిది ఒక రీమేక్ సినిమాలో ఎలా ఇమిడుతుందనే సందేహం సహజం. కానీ హరీష్ శంకర్ తన స్టైల్‌కి తగ్గట్టుగా స్క్రిప్ట్‌లో మార్పులు చేసి, పవన్ అభిమానుల్ని థ్రిల్ చేసేలా ప్రెజెంట్ చేయడంలో మాస్టర్. గతంలో గబ్బర్ సింగ్‌లోనూ అసలు వెర్షన్‌లో లేని అనేక మాస్ ఎలిమెంట్స్‌ని జోడించి, సినిమాను మరింత పవర్‌ఫుల్‌గా మలిచాడు. గద్దలకొండ గణేష్‌లోనూ అదే ఫార్ములా వర్కౌట్ అయ్యింది. కాబట్టి, ఉస్తాద్ భగత్ సింగ్ లోనూ కొత్త మాస్ ఎలిమెంట్స్ తప్పకుండా ఉండబోతున్నాయని చెబుతున్నారు.అయితే, ఈ సినిమా ఎప్పుడు పూర్తవుతుంది? వచ్చే ఏడాది ఎప్పుడు విడుదల అవుతుంది? అన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో పెద్ద ప్రశ్నగా మారింది. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో పూర్తిగా బిజీగా ఉండటంతో, సినిమా షూటింగ్ కాస్త నెమ్మదిగా సాగుతోంది. వచ్చే ఏడాది మిడ్‌లోగానీ, 2026 మొదటి త్రైమాసికంలో గానీ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం.



# బ్లాక్ బుకింగ్ స్కామ్‌పై ఓపెనైన టాప్ డైరెక్టర్

టికెట్ బుక్ చేయడానికి బుక్ మై షో లేదా వేరే ఏదైనా ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ ని ఆశ్రయించగానే, ముందుగా ముఖ్యమైన సీట్లు అన్నీ బ్లాక్ అయినట్టు చూపిస్తుంది. అవన్నీ ప్రేక్షకులు జెన్యూన్ గా బుక్ చేసినవి కాదు. వాటిని ఏవో కార్పొరేట్ కంపెనీలు బుక్ చేసుకున్నాయి అని ప్రజల్ని భ్రమింపజేయడం. ఈరోజుల్లో ఇలాంటి టెక్నిక్ ని ఫాలో అవ్వని థియేటర్ లేదంటే అతిశయోక్తి లేదు. దీనిపై ఇప్పుడు పెద్ద డిబేట్ కి తెర తీసాడు ప్రముఖ బాలీవుడ్ క్రిటిక్ కోమల్ నహతా. పూర్తి వివరాల్లోకి వెళితే... అక్షయ్ కుమార్ నటించిన 'స్కై ఫోర్స్' విమర్శకుల ప్రశంసలు పొందినా ఆశించిన స్థాయి బాక్సాఫీస్ వసూళ్లను సాధించడంలో తడబడింది. ఈ సినిమా రూ. 100 కోట్ల క్లబ్‌లోకి ప్రవేశించడంతో చిత్రయూనిట్ కొంతమేర ఊపిరి పీల్చుకుంది. కొన్ని వరుస పరాజయాల తర్వాత అక్షయ్‌కి కొంత ఉపశమనం ఇచ్చిన సినిమా ఇది. అయితే అక్షయ్ లాంటి పెద్ద స్టార్ నుంచి ఇంకా భారీ వసూళ్లను ఇండస్ట్రీ ఆశిస్తోంది. సీనియర్ జర్నలిస్ట్, ట్రేడ్ అనలిస్ట్ కోమల్ నహ్తా ఈ చిత్రం బాక్సాఫీస్ నంబర్లను తారుమారు చేయడానికి నిర్మాతలు బుకింగ్‌లను బ్లాక్ చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. విక్కీ కౌశల్ , రష్మిక మందన్న నటించిన 'చావా'పై కూడా ఆయన ఈ ఆరోపణలు చేశారు. రెండు చిత్రాలను మాడాక్ ఫిల్మ్స్ నిర్మించింది. ఈ సంస్థ కోమల్ ఆరోపణలను తిప్పి కొట్టేందుకు ప్రయత్నిస్తోంది. తాజాగా స్కై ఫోర్స్ డైరెక్టర్ సందీప్ కెవ్లానీ జాతీయ మీడియాతో మాట్లాడారు. థియేటర్లలో సినిమా నడిచేప్పుడు అసలు కలెక్షన్ల వివరాలు చెప్పడం ఆపేయాలని అతడు పిలుపునిచ్చారు. కోమల్ నహ్తా గొప్ప సీనియర్ జర్నలిస్ట్ .. నేను అతడిని చాలా గౌరవిస్తానని, ఈ విషయంపై ఆయన మాట్లాడాల్సి వస్తే, ప్రజల ముందు ఆయన ఎవరి పేర్లు చెప్పకూడదు. ఒక సీనియర్ జర్నలిస్ట్ ఒక సినిమాను కించపరచడం ద్వారా ఏదైనా లాభం పొందుతారని నేను అనుకోను. గత 5 సంవత్సరాలలో బ్లాక్ బుకింగ్ (బల్క్ టికెట్ బుకింగ్) లేదా కార్పొరేట్ బుకింగ్‌లు చేసినట్లు అతను భావిస్తే, అలా చేసిన ప్రతి సినిమా పేరును రికార్డెడ్ గా అతడు చెప్పాల్సి ఉంటుంది.. అని వ్యాఖ్యానించారు. చావా లేదా స్కై ఫోర్స్ కలెక్షన్లు నిజాయితీగా వెల్లడించామని .. బ్లాక్ బుకింగ్‌లు జరగలేదని సందీప్ అన్నారు. ఇది ప్రేక్షకుల ప్రేమతో సాధించిన విజయం. స్కై ఫోర్స్ విడుదలై దాదాపు 20 రోజులు అయింది. ఇప్పటికీ సినిమా నచ్చిన ప్రేక్షకులు ట్విట్టర్, ఇన్‌స్టాలో మెసేజ్ లు పంపిస్తున్నారు. సినిమా తెరకెక్కించి ప్రజలకు చేరవేశాక మా పని పూర్తయినట్టే. ఒక సినిమా ఎంత వసూళ్లు చేస్తుందనేది జనం పట్టించుకోరు. అందరికీ ఇష్టమైన చిత్రం మున్నా భాయ్ బాక్సాఫీస్ కలెక్షన్ గురించి నేను అడిగితే మీరు చెప్పగలరా? దీర్ఘకాలంలో సినిమా కలెక్షన్ లను పట్టించుకోరు.. అది ప్రజల హృదయాల్లో ఎంత కాలం ఉంది అన్నదే ముఖ్యం! అని అన్నారు. అంతేకాదు.. సినిమా కలెక్షన్ల గురించి ప్రజలకు చెప్పకూడదని దర్శకరచయిత సందీప్ అన్నారు. కలెక్షన్లు అనేది కేవలం 15 రోజులు లేదా ఒక నెల ఆట. ఆపై అందరూ వాటి గురించి మర్చిపోతారు. కలెక్షన్ల కోసం ఒక వ్యవస్థ ఉండకూడదు. ఒక సినిమా ఎంత సంపాదించిందో మనం ప్రజలకు ఎందుకు చెప్పాలి? ఒక సినిమా ఎక్కువ బిజినెస్ చేస్తేనే అది మంచిదని మనం చెప్పాలా? కలెక్షన్లతో సినిమాకు సంబంధం లేదు. ప్రేక్షకులు సినిమా చూడాలా వద్దా అని నిర్ణయించుకోనివ్వండి. కలెక్షన్ల గురించి చెప్పడం, ట్రేడ్ నిపుణులు ప్రారంభించిన చాలా భిన్నమైన పద్ధతి. కానీ అది మంచి సినిమా అయితే ప్రజలు ఎలాగైనా చూస్తారు. ఒక సినిమా రూ. 300 కోట్లు సంపాదించినా మీకు నచ్చకపోతే అది ఆర్జించిన డబ్బును చూసి మీరు మీ అభిప్రాయాన్ని మార్చుకోరు కదా! అని అన్నారు.ఒకవేళ సినిమా కలెక్షన్ గురించి ప్రజలకు తెలియజేయాలనుకుంటే అది థియేటర్లలో రన్ పూర్తయిన తర్వాత చెప్పండి. ప్రస్తుతం గంటకోసారి నివేదికలు వస్తున్నాయి. ఇది కూరగాయల మార్కెట్ లా మారింది. విమర్శకులుగా భావించే ఈ ట్రేడ్ వ్యక్తులు, యూట్యూబర్లు 2 గంటలకోసారి బాక్సాఫీస్ వివరాల్ని అందిస్తున్నారు.

## ప్రజల పక్షాన గొంతుకగా ఉండి పోరాడుతారు

### పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం వినతి

విశాఖపట్టణం,ఫిబ్రవరి19: ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉండే అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ బలపరిచిన కోరెడ్ల విజయ గౌరి ప్రజాపక్షంగా ఉంటారని ఆయన చెప్పారు. బుధవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ? 2007లో శాసనమండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) గా ఏర్పడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్ల సమస్యలు, వారి ఉద్యోగ భద్రతపై ఎంతగానో కృషి చేశారన్నారు. పిడిఎఫ్ తరపున పోటీ చేసే ఏ ఒక్క అభ్యర్థి కూడా ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయబోరని, విరాళాలు వసూలు చేయరన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదన్నారు. పిడిఎఫ్ తరఫున గెలుపొందే అభ్యర్థి భిన్నమైన వాణిని మండలిలో వినిపిస్తారని, ఇది తమ విధానం అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పనిచేసిన తాను, అలాగే మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇదే విధానాన్ని అమలు చేసి నిరూపించడం జరిగిందన్నారు. ఎన్నికలలో విలువలను ప్రచారం చేస్తామన్నారు. ప్రస్తుతం పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న విజయ గౌరి 30 సంవత్సరాల పాటు ఉద్యమాలలో ఉన్నారని, ఆమె కుటుంబం కూడా ఉద్యమాలతో ముడిపడి పనిచేస్తున్నారని తెలిపారు. మొదటిసారిగా ఉత్తరాంధ్ర

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయగౌరిని గెలిపించడి

ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పదవికి పిడిఎఫ్ తరఫున మహిళా అభ్యర్థిని పోటీలో నిలపడం జరిగిందన్నారు. గత ఆరున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా ఆరు లక్షల 50 వేల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు దూరం అయ్యారని చెప్పారు. 32 వేల ప్రాథమిక పాఠశాలలో మూతపడ్డాయన్నారు. ఇందువల్ల 12 వేల టీచర్ పోస్టులు రద్దు కాబడ్డాయని, ఇప్పటి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా మరికొన్ని ప్రాథమిక పాఠశాలలో మూతపడే పరిస్థితి ఉందని, 24 వేల టీచర్ పోస్టులు రద్దు అయ్యే వీలుందన్నారు. ఇష్టం వచ్చిన విధంగా పాఠశాలల విలీనం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, లెక్చరర్లు 1,24,000 మంది ప్రైవేటు టీచర్ల సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. వీరికి పిఎఫ్, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు లేవన్నారు. వీరిని కనీసం ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 2018లో ప్రైవేటు టీచర్ల సమస్యలపై తీవ్ర స్థాయిలో పోరాటం చేయడం జరిగిందన్నారు. వీరికి సంక్షేమ బోర్డు, వేతన బోర్డు, ప్రత్యేక పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేయడం జరిగింది అన్నారు. వీటిలో కొన్ని అమలు చేసేందుకు ఇస్తామని అంగీకరించిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. ఇటువంటి సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం కృషి చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. -పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ? ప్రస్తుతం పోటీ చేస్తున్న కోరెడ్ల విజయ గౌరి, జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు పొందారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పైన, ప్రజా సమస్యల పైన ధర్నాలు, పికెటింగులు వంటి కార్యక్రమాల్లో పాల్గొని అరెస్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరో ఆరు సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఉపాధ్యాయ రంగానికి ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందుకోవాలని ఉద్దేశంతో ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో ఉన్నారని చెప్పారు. ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ నిబంధనలు బేఖాతర్

### అధికారుల ఆదేశాలను ధిక్కరించిన జగన్

### గుంటూరు యార్డుకు భారీ కాన్వాయ్‌తో రాక

గుంటూరు,ఫిబ్రవరి19: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బుధవారం గుంటూరు పర్యటనలో భాగంగా మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ 'తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్‌కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు' అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్ ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్‌లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్‌సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ఫ్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్సౌన్ మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

## 22 నుంచి 24 వరకు కడపలో ప్రాజెక్టుల మహాసభలు

### కరపత్రం విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం

అనంతపురం,ఫిబ్రవరి19: ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడప నగరంలో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పుట్లూరు మండల అరకటివేముల గ్రామంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ, కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వతవిముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా, గాలేరు, నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు గాని రాయలసీమలో ఉండే ఎండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు అనంతపురం జిల్లా నిలయమైనదన్నారు..

## భర్తకు సేవ చేయాల్సి వస్తుందని...

### అల్లుడితో కలిసి హత్య చేసిన భార్య

### సహజ మరణంగా చిత్రీకరణ.. మృతదేహంపై గుర్తులతో అనుమానం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి19(ఆర్ఎన్ఎ): కొందరు చిన్నచిన్న కారణాలు తమకు ఇబ్బందులు కలుగుతాయనే భావనతో హత్యలకు పాల్పడి కటకటాలపాలవుతున్నారు... భర్త కష్ట కాలంలో ఉన్నప్పుడు అతనికి తోడుగా ఉండాల్సిన భార్య అతనికి సేవ చేయాల్సి వస్తుంది అని.. అల్లునితో కలసి హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. పైగా దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. కానీ అతని మెడపై కమిలిపోయిన గాయాలు ఉండటంతో.. మృతుడి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. కాగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట (మం) బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య (45), శివ్వమ్మలకు కూతురు లావణ్య, కొడుకు శివకుమార్ ఉన్నారు. కాగా వీరికి ఉన్న ఎకరన్నర అసైన్డ్ భూమిలో పంటలు పండకపోవడంతో, హైదరాబాద్ నగరానికి కూలీలుగా వలస వెళ్లారు. కాగా రోడ్డు ప్రమాదంలో కొడుకు చనిపోవడంతో తిరిగి మళ్లీ వారి స్వగ్రామానికి వచ్చారు. కూతురు లావణ్యను జూకల్‌కు చెందిన రమేశ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చారు. కాగా ఆశయ్య గ్రామంలోనే పశువులు కాస్తు ఉండేవాడు.. కాగా ఇటీవల వారికి ఉన్న పోలంలో బోరు వేసి, ఆ భూమిని వ్యవసాయనికి ఉపయోగంగా మార్చారు.. అయితే శని వారం పొలం పనులకు వెళ్లిన ఆశయ్య.. పొలం గట్టు పై నుంచి జారిపడగా, అతనికి తుంటి ఎముక విరిగింది..దీనితో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆశయ్యకు శస్త్ర చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఇంటికెళ్లిన తర్వాత వైద్య ఖర్చులు ఎలా భరించాలి అనుకున్నారో, అవిటితనంతో కుటుంబానికి భారమవుతాడని భావించారో, లేక రైతు బీమా కోసం ఆశ పడ్డారో తెలియదు కానీ అల్లుడు రమేష్‌తో కలిసి, శివ్వమ్మ నిద్రలో ఉన్న భర్త ఆశయ్య మెడకు తువ్వాలతో ఉరేసి హత్య చేసింది. పొద్దున లేవగానే ఆశయ్యది సహజ మరణంగా చిత్రీకరించారు. అయితే సోమవారం సాయంత్రం అంతిమయాత్ర జరుగుతుండగా ఆశయ్య మృతదేహాన్ని దింపుడు కల్లం వద్ద ఆపారు. ఆ సమయంలో మెడపై ఉన్న గుర్తులు చూసి మృతుడి సోదరికి అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచార మిచ్చారు. అక్కడకు చేరుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ శవాన్ని స్వాధీనం చేసుకొని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## ప్రయాణికులకు శుభవార్త

### హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

హైదరాబాద్,ఫిబ్రవరి19:ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్–విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి– నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

## ముడా కేసులో సిద్ధరామయ్యకు భారీ ఊరట..

### ఎలాంటి ఆధారాలు లేవన్న లోకాయుక్త



న్యూఢిల్లీ: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు భారీ ఊరట కలిగింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఓజఆం) భూకుంభకోణంలో ఆయనకు అవినీతి నిరోధక సంస్థ లోకాయుక్త క్లీన్ చీట్ ఇచ్చింది. ముడా కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్యతో పాటు ఇతరులకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లభించలేదని లోకాయుక్త పోలీసులు ప్రకటించారు.ముడా భూముల కేటాయింపుల వివాదంలో కోట్లాది రూపాయల విలువైన భూములను తన భార్య పార్వతికి దక్కేలా సీఎం సిద్ధరామయ్య కుట్ర చేశారంటూ సమాచార హక్కు చట్టం కార్యకర్తలు టీజే అబ్రహం, ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై గవర్నర్ విచారణకు అనుమతించారు. సామాజిక కార్యకర్తల వినతి మేరకు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్.. సీఎం సిద్ధరామయ్యపై విచారణకు అనుమతి ఇవ్వడం రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి మైసూర్‌లోని కేసరే గ్రామంలో మూడెకరాల భూమి ఉంది. ఆ భూమిని ఆమెకు సోదరుడు మల్లికార్జున్ గిఫ్ట్‌గా ఇచ్చారు.ఆ భూమిని అభివృద్ధి చేసేందుకు ముడా స్వాధీనం చేసుకుంది. పరిహారం కింద 2021లో పార్వతికి దక్షిణ మైసూర్‌లో కీలకమైన విజయనగర్‌లో 38,238 చదరపు అడుగుల ప్లాట్లను ప్రభుత్వం కేటాయించింది. పరిహారం కింద ఇచ్చిన ప్లాట్ల మార్కెట్ విలువ కేసరేలో స్వాధీనం చేసుకున్న భూమి విలువకంటే ఎక్కువగా ఉంటుందని బీజేపీ ఆరోపించింది. భూ కేటాయింపుల్లో దాదాపు రూ.45కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం కలిగించినట్లుగా ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, కుమారుడు ఎస్ యతీంద్రతో సహా పలువురు సీనియర్ ముడా అధికారులు అక్రమాలకు పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి.

### యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

### భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు



శ్రీశైలం,ఫిబ్రవరి19: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయడంతో కొత్త కళను సంతరించుకుంది. బుధవారం రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ

## శ్రీశైలంలో శివరాత్రి శోభ

ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ఎ÷–లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు.ముఖ్యంగా శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివస్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్లు దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 ప వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డును ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షెడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. శ్రీశైలంలో నేటినుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామననారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

## ఢిల్లీ సీఎంగా ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి.. రేసులో ఉన్నది వీళ్లే..

ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిని ఎవరు అధిష్ఠిస్తారన్న సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ ఉత్కంఠకు మరికాసేపట్లో తెరపడనుంది. బీజేపీ శాసన సభాపక్షం తమ నేతను నేడు ఎంపిక చేసుకోనుంది. రాత్రి 7 గంటలకు సమావేశం అనంతరం ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇక రేపు సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుందని సమచారం.అయితే, తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. ఢిల్లీ కొత్త సీఎం బనియా సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాజధానిలో ప్రభుత్వాన్ని నడిపించేందుకు బనియా సామాజికవర్గానికి చెందిన నేతను పార్టీ ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇదే నిజమైతే సీఎం పదవికి పోటి పడుతున్న వారిలో బనియా సామాజికవర్గానికి చెందిన విజేందర్ గుప్తా రేఖా గుప్తా జితేందర్ మహాజన్ ముందు వరుసలో ఉన్నారు.విజేందర్ గుప్తా.. బీజేపీ సీనియర్ నాయకుడు. పార్టీ ఢిల్లీ విభాగానికి అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం. ప్రస్తుతం రోహిణి స్థానంలో గెలుపొందారు.

# భూముల రిసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప(విజయ సారథి): జిల్లాలో భూముల రిసర్వే వేగవంతం గా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు.బుధవారం విజయవాడ నుండి భూముల రిసర్వే పై అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డితో కలసి సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ జి. జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించారాదని అన్నారు.సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పౌర సేవలు సంతృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రెవెన్యూ శాఖ లో ఎక్కడా కూడా పెండింగ్ అంశాలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని అన్నారు. భూముల రిసర్వే లో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించి, రికార్డులను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. అధికారులు ఖచ్చితంగా క్షేత్ర స్థాయి కి వెళ్లి భూముల రిసర్వే పై అబ్జర్వేషన్ చేయాలని అన్నారు. భూ రికార్డు లను సంతృప్తి కరంగా ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు.ఇందుకు ఆయా తహసీల్దార్, వి ఆర్ ఓ లు భాధ్యత నివహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరి గా చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చిత సమాధానము ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు రానున్న ఏపీ మాల వెల్ఫేర్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్

### 20న పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న చైర్మన్

కడప(విజయ సారథి):రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. ఏపీ మాల వెల్ఫేర్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్ బుధవారం రాత్రి కడపకు రానున్నట్లు జిల్లా ఎస్సి కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం అనంతపురం జిల్లాలో పర్యటనా కార్యక్రమాన్ని ముగించుకుని రాత్రికి కడప ఆర్‌డబి గెస్ట్ హౌస్ చేరుకుంటారు. గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఎస్సి నాయకులతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ లోని ఎస్సి కార్పోరేషన్ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహిస్తారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్ తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3.30 నుండి 4 గంటల వరకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారని.. ఎస్సి కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఆ ప్రకటనలో తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్ లో పట్టుబడిన వారికి జరిమానా



కర్నూలు(విజయ సారథి):కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు . పట్టుబడిన మొత్తం 20 మంది పై కేసులు నమోదు చేశారు. కర్నూలు జెఎఫ్ సిఎం కోర్టులో హాజరు పరచారు. వీరందరికి జరిమానాలు విధించారు . డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 5 మంది కి ఒక్కొక్కరి పై రూ. 3 వేల 5 వందల చొప్పున జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ లో పట్టుబడ్డ 15 మంది కి ఒక్కొక్కరి పై రూ. 1000/- జరిమానా విధించారు.

## మొదటి ప్రాధాన్యత గెలుపు సాధ్యమా

కరీంనగర్, ఫిబ్రవరి 19, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని కరీంనగర్, మెదక్, నిజామాబా ద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గం పరి ధిలో 25,921 మంది ఓటర్లు ఉన్నారు. పట్ట భద్రుల నుంచి మొదటి ప్రాధాన్యతతో అభ్యర్థి గెలవాలంటే ఒక లక్షా 71 వేల ఓట్లు అభ్యర్థికి రావాల్సి ఉంటుంది. పట్టభద్రుల బరిలో 56 మంది అభ్యర్థులు పోటీలో ఉ న్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి 10 మంది బరిలో ఉ న్నారు. ప్రతి అభ్యర్థి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట ర్లను అభ్యర్థిస్తున్నారు. గతంలో కంటే ఈసా రి ఓట్ల సంఖ్య పెరగడంతో మొదటి ప్రాధా న్యతపై గెలవడం కత్తిమీద సామే.ఎందు కంటే కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీ అభ్య ర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థు లు ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితు లను చూస్తే అభ్యర్థుల విజయావకాశాలు రెండవ ప్రాధాన్యత ఓట్ల మీదే ఆధారపడ నుంది.

# సబ్ డివిజన్, ఎఫ్ లైన్ కి సంబంధించిన పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టండి

## పైలెట్ ప్రాజెక్ట్ కింద రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న బ్లాక్ బౌండరీ లను పూర్తి చేయండి

## సిసిఎల్ఎ జయలక్ష్మి



కర్నూలు(విజయ సారథి):రీ సర్వే జరిగిన గ్రామాల్లో సబ్ డివిజన్, ఎఫ్ లైన్ కి సంబంధించిన పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సిసిఎల్ఎ జయలక్ష్మి అని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు.బుధవారం విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ఎ గారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిసిఎల్ఎ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ కింద రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న బ్లాక్ బౌండరీ లను త్వరితగతిన పూర్తి చేయాలని సిసిఎల్ఎ అని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న రీ సర్వే గ్రామాలను సందర్శించి రీ సర్వే సిబ్బందికి పలు సూచనలు ఇవ్వాలని సిసిఎల్ఎ అని జిల్లాల కలెక్టర్ లకు సూచించారు.. రెవెన్యూ సదస్సులలో, గ్రామ సభలో వచ్చిన అర్జీలకు ఎండార్స్మెంట్ లు నాణ్యతతో ఉండే విధంగా చూసుకోండి.. ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ మ్యుటేషన్ ఫామ్ 8 జనరేషన్ కి సంబంధించిన పురోగతి అంతగా లేదని పురగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల ఆర్థికాభివృద్ధే ప్రధాన ధ్యేయంగతం కన్నా మిన్నగా మెరుగైన అవకాశాలు కల్పిస్తాం

## ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్



అనంతపురం(విజయ సారథి):ఎస్సీల ఆర్థికాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేయనున్నా మని ఏపీ మాల వెల్ఫేర్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక దామోదరం సంజీవయ్య భవనంలోని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చాంబర్లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.×ఈ సందర్భంగా ఏపీ మాల వెల్ఫేర్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎస్సీ కార్పొరేషన్ బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఎస్సీలకు చెందిన మాల, మాదిగల ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గతం కన్నా మిన్నగా వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తామన్నారు. వారి ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీలకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయాల్లో ఎస్సీలకు అందిస్తున్న పథకాలు,సేవలపై సమీక్షాసమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన విజన్ డాక్యుమెంట్ , 2047 లో భాగంగా ఎస్సీ కుటుంబాల నుంచి పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తామన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వారికి ఆసక్తి ఉన్న రంగంలో వారిని తీర్చిదిద్ది పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు తగిన ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. గత పాలకులు ఐదేళ్లపాటు సబ్ ప్లాన్ నిధులను ఇష్టానుసారంగా ఇతర పథకాలకు మళ్లించారని, ఎస్సీలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగాఏపీ మాల వెల్ఫేర్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కె.కమలమ్మ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాకు విచ్చేసిన చైర్మన్ దృష్టికి జిల్లా సమస్యలను తీసుకువచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో అడుగులు వేస్తోందన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక మాట్లాడుతూ, ఎస్సీలకు అందిస్తున్న పథకాలపై చైర్మన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారన్నారు. వారి సూచనల మేరకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు.

# హిందువులకు ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కావాలి

## జయంతి వేడుకలో శ్రీ మఠం పీఠాధిపతులు

మంత్రాలయం(విజయ సారథి)మంత్రాలయంఛత్రపతి శివాజీ హిందువులకు స్ఫూర్తి కావాలని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పిలుపునిచ్చారు. బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలో భాగంగా ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఛత్రపతి శివాజీ చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని హిందు ధర్మ పరిరక్షణకు కృషి చేసిన మహా వీరుడని కొనియాడారు. ప్రజా రంజకంగా రాజ్యాన్ని పరిపాలించి ఆధ్యాత్మికతను కలిగి రాఘవేంద్రస్వామి, ఆశిస్సులు పొందారని సాక్షాత్తు శ్రీ శక్తి మాత నుంచి ఖడ్గం పొందిన ధీరుడు అన్నారు. ఆయన యువతకు స్ఫూర్తి కావాలని కోరారు. మొదటి సారి యువత ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని చేయడం ఆనందంగా ఉందని శ్రీ మఠం నుండి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రత్యేక వాహనంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి డిజె సౌండ్ తో బాణా సంచా పేల్చి సంబరాలతో శ్రీ రామ సర్కిల్, రాఘవేంద్ర సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఊరేగించి 101 కొబ్బరికాయాలు కొట్టారు. ఈ కార్యక్రమంలో జీనియస్ గ్లోబల్ స్కూల్, శ్రీ వైష్ణవి ఇంగ్లీషు మీడియం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాఘవేంద్ర , వడ్డే నారాయణ , ,వీరారెడ్డి ,మంగళి వెంకటేష్ , కురువ మల్లికార్జున పేగుల రాము హండే భీమేష్ పవన్ కుమార్, రమేష్ వడ్డే శ్రీ రామ్, వడ్డే గురుప్రసాద్, హండే నీలకంఠ, చాకలి సునీల్ ఫణింద్ర చాకలి చక్రవర్తి, ప్రాణేష్, పులకుక్క రాము, హరి గౌడ్ బంగి వీరేష్ దాసప్ప గారి సుధర్మ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు పటిష్ట భద్రత భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం



శ్రీశైలం(విజయ సారథి):నంద్యాల జిల్లా శ్రీశైలంలో నేటి నుంచి 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా ఏర్పాటుచేసిన భద్రతా చర్యలను నంద్యాల ఇన్చార్జి ఎస్పి శ్రీ విక్రాంత్ పాటిల్ గారు పరిశీలించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ గారు శ్రీశైలం దేవస్థానం లోని క్యూలైన్ లు, గుడి పరిసరాలు, లడ్డు కౌంటర్ శివ స్వాముల క్యూ లైన్, స్నాన ఘట్టాలు, శ్రీకృష్ణదేవరాయల గోపుర పరిసర ప్రాంతాలు ,రథ మండపం, కమాండ్ కంట్రోల్ ,శ్రీశైల డ్యామ్ సమీపంలోని ఘాట్ రోడ్డు మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్పీ గారు మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్పీ గారితో పాటు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఔ. యుగంధర్ బాబు గారు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ గారు, ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, ప్రసాదరావు, చంద్రబాబు, సురేష్ కుమార్ రెడ్డి మరియు దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి గారు పాల్గొన్నారు

## సామర్లకోట చాళుక్యభీమేశ్వర ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లపై కలెక్టర్ సన్మోహన్ సమీక్ష



కాకినాడ(విజయ సారథి): మహాశివరాత్రి సందర్భంగా కాకినాడ జిల్లా సామర్లకోటలో పంచారామ క్షేత్రంలో ఒకటి అయినా శ్రీ చాణుక్య కుమార రామ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు మహా శివరాత్రి సంబంధించి ఏర్పాట్లు ఏం చేశా రో అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులతో మాట్లాడి భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలిగిన ఉపేక్షించేది లేదని ఎవరు తప్పు చేసిన స్వయంగా నేనే వారిపై కేసులు విధించి జైలుకు పంపుతామన్నారు.

## అవుకు ప్రభుత్వాస్పత్రికి సొంత నిధులు రూ. 25 లక్షలతో అత్యాధునిక మెడికల్ పరికరాలు అందించిన మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి

బనగానపల్లి(విజయ సారథి):బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం ప్రభుత్వాస్పత్రిలో తన సొంత నిధులు రూ. 25 లక్షలు వెచ్చించి.. అందుబాటులోకి తీసుకొచ్చిన అత్యాధునిక మెడికల్ పరికరాలను నేడు పంపిణీ చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. ? గతంలో అవుకు ప్రభుత్వాస్పత్రిని మంత్రి సందర్శించిన సందర్భంలో.. అత్యాధునిక మెడికల్ పరికరాలు, అత్యవసర పరికరాల కొరత అంశం మంత్రి దృష్టికి తీసుకువచ్చిన ఆస్పత్రి వైద్యులు..? ఆస్పత్రిలో ఆధునాతన పరికరాల కొరతపై స్పందించి, తన సొంత నిధులు రూ. 25 లక్షలు వెచ్చించి.. డెంటల్ పరికరాలతో సహా, 3 రకాల మెడికల్ పరికరాలను నేడు ఆస్పత్రి వైద్యులకు అందజేసిన మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి.. ? కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా అవుకు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా వైద్యులకు సూచించిన మంత్రి... ? భవిష్యత్తులో ఆస్పత్రికి సంబంధించి ఏ అవసరాలు ఉన్నా, తన దృష్టికి తీసుకువస్తే, త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com